నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
శుక్రవారం 6 , అక్టోబర్ 2023
16 పేజీలు



# రాష్ట్రంలో అభివృద్ధి చూసి విపక్షాలకు వణుకు పుట్టింది: జగదీష్‌రెడ్డి



8లో...

- ఎన్నికల్లో డబ్బు,మద్యం పంపిణీ అరికట్టేందుకు చర్యలు
- దర్యాప్తు సంస్థలకు ఎన్నికల కమిషన్ సూచన
- రాష్ట్రంలో ముగిసిన ఎన్నికల కమిషన్ బృంద పర్యటన

## నిఘా పెంచనున్న దర్యాప్తు సంస్థలు

# పకడ్బందీ ప్రణాళిక



ప్రభాతవార్త సూర్యాపేట

రాష్ట్రశాసనసభ ఎన్నికల నిర్వహణకు నోటిఫికేషన్ త్వరలో జారీ కానుంది. ఈ నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ బృందం రాష్ట్రంలో మూడు రోజుల పాటు చేసిన పర్యటన గురువారం ముగిసింది. రాజకీయపార్టీల నాయకులు దర్యాప్తు సంస్థలు కలెక్టర్లు, అధికారులతో వరుస సమావేశాలు నిర్వహించి ఎన్నికల నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు. దర్యాప్తు సంస్థలకు సూచనలు చేస్తూనే రాజకీయపక్షాల నాయకులు చేసిన విన్నపాలను పరిగణలోకి తీసుకొనిస్పందించారు. ఎన్నికల కమిషన్ బృందం రాష్ట్ర పర్యటన ముగిసిన నేపథ్యంలో త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించే అవకాశాలు కన్పిస్తున్నట్లు రాజకీయ పార్టీలు అభిప్రాయపడుతున్నాయి. కేంద్ర ఎన్నికల కమిషన్ సభ్యుల సూచన మేరకు దర్యాప్తు సంస్థలు ఎన్నికల్లో నిఘా పెంచనున్నాయి. డబ్బు, మద్యం పంపిణీని అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసురోనున్నారు.

వివరాలు 2లో..



# నేడు సిఎం అల్పాహార పథకం ప్రారంభం

## నేడు లాంఛనంగా ప్రారంభించనున్న సిఎం కెసిఆర్

## ముందుగా నియోజకవర్గంలో ఒక పాఠశాలలో ప్రారంభిస్తారు

నడిగూడెం, ప్రభాతవార్త : ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. విద్యార్థుల సంఖ్య, హాజరుశాతం పెంచేందుకు ఒకవైపు బడిబాట, మరోవైపు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. విద్యార్థులకు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు మన ఊరు మన బడి పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేస్తుంది. దీంతో పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య కూడా పెరుగుతుంది. మధ్యాహ్న భోజన పథకం అమలుకు ఈ విద్యాసంవత్సరం మెను కూడా పెంచారు. విద్యార్థుల హాజరుశాతాన్ని పెంచేందుకు తీసుకునే చర్యల్లో భాగంగా రాగిజావ, వారంలో మూడుసార్లు అందచేస్తున్నారు.

వివరాలు 2 పేజీలో...

# బంధుకు 'బంధం..'!



## దళితబంధు రెండో విడత మరింత ఆలస్యం..!!

- ముందుకు సాగని దరఖాస్తుల ప్రక్రియ!
- ఒక్కో నియోజక వర్గానికి 1,100 యూనిట్లు మంజూరు
- జిల్లాకు 3వేల యూనిట్లు కేటాయింపు

నల్లగొండ టౌన్ ప్రభాత వార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న సంక్షేమ కార్యక్రమాల్లో ఒకటైన దళిత బంధు పథకం రెండో విడత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నల్లగొండ జిల్లాలో ముందుకు సాగడం లేదు. ఎమ్మెల్యేలు తాము సిఫారసు చేసిన జాబితాల్లో పలుమార్లు మార్పులు, చేర్పులు చేస్తుండడం కూడా ఈ ప్రక్రియ ఆలస్యం కావడానికి కూడా ఓ కారణమని ప్రచారం జరుగుతోంది. దీంతో దళిత బంధు రెండో విడత లబ్ధిదారుల ఎంపిక మరింత ఆలస్యమయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.దళిత బంధు పథకం రెండో విడత దరఖాస్తుల స్వీకరణకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినా ఇంకా జిల్లాలో దరఖాస్తుల ప్రక్రియ పూర్తి స్థాయిలో ప్రారంభం కాలేదు. నియోజకవర్గాలకు కేటాయించిన యూనిట్ల మేరకు ఎమ్మెల్యేల నుంచి లబ్ధిదారుల జాబితాలు ఇంకా అధికారులకు అందకపోవడంతో ఈ ప్రక్రియ ముందుకు సాగడం లేదని తెలుస్తోంది.

వివరాలు 2 పేజీలో...

# అసౌకర్యాల నడుమ ఆర్టీవో కార్యాలయం



16లో...

# శిలాఫలకం ధ్వంసం

అడ్డుకోబోయిన సర్పంచిపై దాడి



16లో...

# ఇక నిఘా పెంచనున్న దర్యాప్తు సంస్థలు

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల్లో ఎలాంటి అక్రమాలకు పాల్పడ్డ డబ్బు, మద్యం పంపిణీ చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోనున్నారు. మునుగోడు ఉప ఎన్నికల్లో అధికార పార్టీ నాయకులు డబ్బు విపరీతంగా పంపిణీ చేశారని మద్యం ఏరులై పారిందని అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని కాంగ్రెస్‌పార్టీతో పాటు పలు పార్టీల నాయకులు ఎన్నికల కమిషన్ సభ్యుల దృష్టికి తీసుకెళ్లగా వారు స్పందించారు. స్వేచ్ఛయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలని సూచించారు. జాతీయ, రాష్ట్ర స్థాయి రాజకీయ పార్టీల నాయకులతో నిర్వహించిన సమావేశంలో ఎన్నికల కమిషన్ సభ్యులు విడివిడి అభిప్రాయాలు సేకరించారు. ఆ తరువాతనే స్పందించి ఎన్నికలు పకడ్బందీగా, ప్రశాంతంగా జరిగేందుకు ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా చేయాల్సి న కార్యక్రమాలను కమిషన్ సభ్యులు దర్యాప్తు సంస్థల అధికారులకు వివరించారు. కేంద్ర బలగాలను కూడా జరగబోయే ఎన్నికల్లో రాష్ట్రానికి రప్పించి సజావుగా ఎన్నికలు జరిపించాలని బిజెపి నాయకులు ఎన్నికల సంఘం సభ్యులకు విన్నవించినట్లు ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. గంజాయి సరఫరాను అరికట్టడంలో ఉక్కుపాదం మోపాలని నాయకులు విన్నవించారు. దీంతో పోలీసుశాఖ , ఎక్సైజ్, సెంట్రల్ బోర్డు ఆఫ్ డైరెక్ట్ ట్యాక్సెస్, ఫైనాన్షియల్ ఇంటలిజెన్స్, ఆర్‌బిఐ, కస్టమ్స్, తదితర శాఖల అధికారులు ఇక నుంచి గట్టి నిఘా ఉంచనున్నారు. ఎన్నికల మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోక పోతే అధికారులు అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోనున్నారు. నిర్లక్ష్యంగా వ్యవహించకుండా విధులను చిత్తశుద్ధితో నిర్వహించి ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు ఎన్నికల యంత్రాంగం దృష్టి సారించాల్సి న అవసరం ఎంతైనా ఉంది. ఈ నెల 4న ఓటర్ల తుది జాబితాలను కూడా రాష్ట్ర వ్యాప్తంగా ప్రకటించారు. వివిధ రాజకీయపార్టీలు జరగబోయే ఎన్నికలను ఈసారి ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు. హ్యాట్రిక్ సాధించేందుకు బిఆర్ఎస్, తెలంగాణ ఇచ్చామంటూ కాంగ్రెస్, డబుల్ ఇంజన్ సర్కారుతోనే దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని బిజెపిలు అధికారంలోకి రావాలని సర్వశక్తులు ఒడ్డుతున్నాయి. ప్రయత్నాలు ఎంత మేరకు సఫలీకృతమవుతాయో ప్రజలు ఎవరిని ఆశీర్వాదిస్తారో వేచి చూడాలి. వివిధ రాజకీయ పక్షాలు ఎన్నికలను చాలెంజ్‌గా తీసుకొని అధికారం చేజిక్కించుకోవాలనే పట్టుదలతో ఉండడంతో ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోక తప్పదు. అందుకే ఇప్పటి నుంచే దర్యాప్తు సంస్థలను ఎలర్ట్ చేస్తున్నారు. ఈసారి ఎన్నికల్లో మద్యం, డబ్బు ప్రభావం తీవ్రంగా ఉంటుందనే ప్రచారం కొంతకాలంగా జరుగుతోంది. అక్కడక్కడ చర్చించుకోవడం సర్వసాధారణమైంది. ప్రజాసంక్షేమం, గ్రామాల అభివృద్ధి అటుంచితే డబ్బు, మద్యంతో ఓటర్లను ప్రలోభాలకు గురిచేసి ఓట్లు దండుకోవాలనే ఆలోచనలో పలు రాజకీయ పార్టీలు ఉన్న నేపథ్యంలో దర్యాప్తు సంస్థల నిఘా మరింత పెరగనుంది. కాగా జరగబోయే ఎన్నికల్లో ఈసారి 80 సంవత్సరాలు దాటిన వారు ఇంటి నుంచి ఓట్లు వేసుకునే అవకాశం ఎన్నికల సంఘం కల్పించింది. ఏది ఏమైనప్పటికీ మరో నాలుగైదు రోజుల్లో ఎన్నికల హీట్ మరింత పెరగనుంది.

# బంధుకు 'బంధం..'!

మొదటి పేజీ తరువాయి

ఎమ్మెల్యేలు తాము సిఫారసు చేసిన జాబితాల్లో పలుమార్లు మార్పులు, చేర్పులు చేస్తుండడం కూడా ఈ ప్రక్రియ ఆలస్యం కావడానికి కూడా ఓ కారణమని ప్రచారం జరుగుతోంది. ఎన్నికల షెడ్యూల్ అక్టోబర్ రెండో వారంలో వెలువడే అవకాశం ఉందన్న ప్రచారంతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించి పెండింగ్ పనులపై ఎమ్మెల్యేలు, అధికారులు దృష్టి సారించారు. జిల్లా అధికార యంత్రాంగం ఇప్పటికే ఎన్నికల ప్రక్రియలో నిమగ్నమైంది. ఎప్పుడు ఎన్నికల షెడ్యూల్ వెలువడినా సంసిద్ధంగా ఉండేలా జిల్లా యంత్రాంగం కసరత్తు చేస్తోంది. నియోజకవర్గాలకు మంజూరైన నిధులు, పథకాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాల్సిన ప్రజాప్రతినిధులు దళితబంధు పథకం రెండో విడత లబ్ధిదారుల ఎంపికపై ఆచితూచి వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేల నుంచి ఇంకా పూర్తి స్థాయిలో జాబితాలు రాకపోవడంతో దళిత బంధు రెండో విడత లబ్ధిదారుల ఎంపిక మరింత ఆలస్యమయ్యే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. జిల్లాలో ఎమ్మెల్యేలు సిఫారసు చేసిన వారు దళితబంధు మార్గదర్శకాలకు అనుగుణంగా ఉన్నారా, లేదా అనే విషయమై క్షేత్రస్థాయిలో విచారణ చేస్తున్నారు. దళితబంధు పథకానికి లబ్ధిదారులను ఎంపిక చేయడం ఎమ్మెల్యేలకు తలకు మించిన భారంగా మారిన విషయం తెలిసిందే.

**ఎమ్మెల్యేలు సిఫారసు చేసిన వారికే ....**

పేదలైన దళితుల ఆర్థిక పురోగాభివృద్ధికి దోహదపడాలనే ఉన్నత లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం దళితబంధు పథకం అమల్లోకి తీసుకు వచ్చింది. అయితే ఈ పథకం అమల్లో మితిమీరిన రాజకీయ జోక్యంతో మొదటి విడతలో అనర్హులు కూడా ఈ పథకం ద్వారా లబ్ధి పొందారనే ఆరోపణలు ఉన్నాయి. దళిత బంధు పథకం మంజూరు చేసేందుకు కొన్ని చోట్ల డబ్బులు వసూలు చేశారనే ఆరోపణలు వెల్లువెత్తిన విషయం తెలిసిందే. దళితుల్లో రెక్కాడితే గానీ డొక్కాడని పేదలను వదిలేసి తమకు అనుకూలంగా ఉన్న వారినే ఈ పథకానికి ఎంపిక చేశారనే విమర్శలు ఉన్నాయి. దళిత బ?ంధు పథకం మొదటి విడతలో చోటు చేసుకున్న అవకతవకలపై అధ్యయనం చేసిన ప్రభుత్వం రెండో విడత దళితబంధు పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని భావించింది. రెండో విడతలో లబ్ధిదారుల ఎంపిక బాధ్యతను పూర్తి స్థాయిలో జిల్లా కలెక్టర్లకు అప్పగించాలని మొదట్లో నిర్ణయించినా... చివరకు రాష్ట్ర స్థాయిలో ఎమ్మెల్యేల నుంచి వచ్చిన ఒత్తిళ్లతో ప్రభుత్వం ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకుంది. మొదటి విడతలో మాదిరిగానే రెండవ విడతలోనూ ఎమ్మెల్యేలు సిఫారసు చేసిన వారికే దళితబంధు యూనిట్లు మంజూరు చేయాలనే నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఎన్నికలు ముంచుకు వస్తున్న ఈ సమయంలో కూడా లబ్ధిదారుల జాబితా ఆలస్యం చేయడం వల్ల రెండో విడత లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ఎంత వరకు కొనసాగుతుందనేది ప్రశ్నార్థకంగా మారింది.

**జిల్లాకు 3000 యూనిట్లు....**

దళితులకు జీవనోపా?ధి కల్పించేందుకు పెట్టుబడి సాయం చేసేందుకు అమల్లోకి తీసుకు వచ్చిన దళితబంధు పథకం రెండో విడత యూనిట్లు త్వరితగతిన గ్రౌండింగ్ చేసేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసినా జిల్లాలో ఈ ప్రక్రియ నత్తనడకన సాగుతోంది. రెండో విడతలో ఒక్కో అసెంబ్లీ నియోజక వర్గానికి 1,100 యూనిట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. జిల్లాలో నల్లగొండ, మునుగోడు, దేవరకొండ, నాగార్జున సాగర్, నకిరేకల్, మిర్యాలగూడ, అసెంబ్లీ నియోజక వర్గాల పరిధిలో 3000 దళితబంధు యూనిట్లు మంజూరు కానున్నట్లు తెలిసింది. మొదటి విడత మాదిరిగానే రెండో విడతలో కూడా ఒక్కో యూనిట్‌కు రూ. 10 లక్షలు అందించనున్నారు. దళితబంధు మొదటి విడతలో జిల్లాలో ఒక్కో దళిత కుటుంబానికి రూ. 10లక్షల వంతున మొత్తం412 దళిత కుటుంబాలకు పెట్టుబడి సాయం చేసిన విషయం తెలిసిందే. దళిత బంధు పథకం రెండో విడతలో కూడా ఎమ్మెల్యేలు సిఫారసు చేసిన వారికే యూనిట్లు మంజూరు చేయనున్నారు.

# అక్రమ అరెస్టులతో బహుజనవాదాన్ని ఆపలేరు

–బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్



**సూర్యాపేట రూరల్ ప్రభాతవార్త:**అక్రమ అరెస్టులతో బహుజన వాదాన్ని ఆపలేరని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎస్వీ ఇంజనీరింగ్ కాలేజ్ నుండి విద్యానగర్ బీఎస్పీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జిల్లా కేంద్రంలో విద్యానగర్‌లో బీఎస్పీ జిల్లా కార్యాలయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ర్యాలీకి పోలీసులు అనేక ఆంక్షలు విధించారని, కనీసం మా దేవుడైన బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేయడానికి అనుమతి ఇవ్వలేదని, బహుజన బిడ్డల మీద పోలీసులు కేసులు పెడుతున్నారని, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వ్రాసిన రాజ్యాంగాన్ని మేము గౌరవిస్తున్నామని, అగ్రవర్ణాల భూస్వామ్యుల దౌర్జన్యాలకు బీఎస్పీ వ్యతిరేకంగా పనిచేస్తుందని చెప్పారు. వట్టె జానయ్య ఆస్తులు అడుగుతున్న జగదీష్ రెడ్డి తన ఆస్తులను వెల్లడించగలరా అని ప్రశ్నించారు. తన భర్తకు న్యాయం జరగాలని ఒక మహిళ పోరాటం చేస్తుంటే కనీస మర్యాద లేకుండా పోలీసులు వ్యవహరించిన తీరు బాధాకరమని అన్నారు. ఆమెకు బీఎస్పీ అండగా ఉంటుందని అన్నారు. బహుజన రాజ్యాధికారాన్ని ఎవ్వరూ ఆపలేరని, సూర్యాపేట ఎమ్మెల్యేగా వట్టె జానయ్య యాదవ్ న్యూ క్యాంప్ కార్యాలయంలో కూర్చోబెట్టి తీరుతామని, ఆ అజ్ఞాతము నుండి నేరుగా అసెంబ్లీకి అడుగుపెడతాడని తెలిపారు. గత తొమ్మిదిన్నర సంవత్సరాల నుండి జానయ్య మీద ఎందుకు చర్యలు చేపట్టలేదని ప్రశ్నించారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలో ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ బిడ్డలు బహుజన రాజ్యం కోసం బీఎస్పీకి మద్దతు ఇవ్వాలని, సూర్యాపేటలో బహుజన బిడ్డ వట్టె జానయ్యను గెలిపించాలని, సూర్యాపేట జిల్లా ఎస్పీగా ఉన్నటువంటి రాజేంద్రప్రసాద్ అధికార పార్టీకి జై కొట్టడం ఎంతవరకు సమంజసమని, నా 20 సంవత్సరాల సర్వీస్‌లో ఇలాంటి పోలీస్ అధికారులను నేను ఎప్పుడూ చూడలేదని తెలిపారు. మంత్రి జగదీష్ రెడ్డి ఆక్రమించిన భూములు లక్షల కోట్లల్లో ఉన్నాయని, త్వరలోనే చిట్టా బయటపెడతామని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి జగదీష్ రెడ్డి మూట ముల్లె సదురుకోవాల్సిందని, కాళోజి నారాయణరావు చెప్పినట్లు ప్రాంతం వాడే ద్రోహం చేస్తే ఒక్కడే పాతిపెట్టాలని అన్నారు. వట్టె జానయ్య యాదవ్‌ను లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించుకోవాలని, బహుజన వాదాన్ని గెలిపించాలని, బహుజన రాజ్యం సాధించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో మూడు కోట్ల మంది బహుజనులు జైల్ భరో పిలుపునిస్తే జైల్లు సరిపోవని అన్నారు. వట్టె జానయ్య యాదవ్ రాబోయే ఎమ్మెల్యేగా సూర్యాపేటలో పారదర్శకమైన పాలన అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో 13వ వార్డు కౌన్సిలర్ వట్టె రేణుక జానయ్య యాదవ్, చాంద్ పాషా, బీఎస్పి జిల్లా అధ్యక్షులు బుడిగె మల్లేష్, రాపోలు నవీన్, సరిత, రవి, ఆవుదొడ్డి శ్రీకాంత, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నేడు సిఎం అల్పాహార పథకంప్రారంభం

మొదటి పేజీ తరువాయి

పాఠశాలలను మరింత పటిష్టపరిచేందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రవేశపెట్టింది. దసరా కానుకగా నేడు అల్పాహార పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించనున్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నేడు రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గంలోని రావిర్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పథకాన్ని లాంచనంగా ప్రారంభించనున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 23 లక్షల మంది విద్యార్థులకు అల్పాహార పథకం కింద లబ్ధి చేకూరనుంది. ఉదయం 8 గంటల 45 నిమిషాలకు విద్యార్థులకు అందించనున్నారు. ఈ మేరకు అధికారులు విధివిధానాలను రూపొందించారు. నేడు రాష్ట్ర వ్యాప్తంగా ఒక్కొక్క నియోజకవర్గంలోని ఒక ప్రభుత్వ పాఠశాలలో అల్పాహార పథకాన్ని లాంఛనంగా ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు. వారంలో ఆరు రోజులు విద్యార్థులకు అల్పాహారాన్ని అందించనున్నారు. సోమవారం ఇడ్లి, సాంబారు, లేదా గోదుమ రవ్వ ఉప్మా, చట్నీతో అల్పాహారాన్ని అందించనున్నారు. మంగళవారం పూరి ఆలుకుర్మ లేదా టమాట బాత్ సాంబారు అందచేయనున్నారు. బుధవారం ఉప్మా సాంబారు, బియ్యం రవ్వ కిచిడి చట్నీ, గురువారం చిరుధాన్యాల ఇడ్లి, సాంబారు, లేదా పొంగల్ సాంబారు, శుక్రవారం ఉగ్గాని అటుకులు చిరుధాన్యాల ఇడ్లి చట్నీ, లేదా బియ్యం రవ్వ కిచిడి చట్నీ, శనివారం పొంగల్ సాంబారు లేదా కూరగాయల పులావ్, పెరుగుచట్నీ ఆలు కుర్మ అల్పాహారం కింద విద్యార్థులకు అందచేయనున్నారు. 1 నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఈ పథకం వర్తిస్తుంది. పోషణ, హాజరుశాతం పెంపు విద్యలో ప్రగతిలో భాగంగా ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తుంది. ఎంతో మంది పేద విద్యార్థులు ఉదయం వేళల్లో ఇంటి దగ్గర పరిస్థితులు అనుకూలించక బ్రేక్‌ఫాస్ట్ చేయకుండానే పాఠశాలలకు వస్తున్నారు. గమనించిన ముఖ్యమంత్రి కెసిఆర్ తరగతి గదుల్లో ఆకలిని నివారించేందుకు విద్యార్థుల నమోదు, హాజరుశాతాన్ని పెంచేందుకు విద్యార్థుల ఆరోగ్యం, పెరుగుదలను మెరుగుపర్చేందుకు అల్పాహారాన్ని అందిస్తున్నారు. వేడివేడి పరిశుభ్రమైన ఆరోగ్యకరమైన ఆహారం అందించడం తల్లిదండ్రులకు వంటభారం తగ్గించేందుకు ప్రభుత్వం దూరదృష్టితో ఆలోచించి పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ పథకం అమలు మొబైల్ యాప్ ద్వారా అధికారులు పర్యవేక్షిస్తారు. సిఎం అల్పాహార పథకం దసరా కానుకగా ప్రవేశపెట్టడం పట్ల విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్‌లో ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను పటిష్టపరిచేందుకు మరిన్ని పథకాలు ప్రవేశపెట్టి అమలు చేసేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తుంది.

# పత్తి కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయాలి

– గ్లోబల్ అగ్రి ఇన్నోవేటివ్ ఫార్మా వ్యవస్థాపక అధ్యక్షులు రాఘవేంద్ర యాదవ్



**మునుగోడు అక్టోబర్ 5 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పత్తి కొనుగోలు కేంద్రాలను సిద్ధం చేయాలని గ్లోబల్ అగ్రి ఇన్నోవేటివ్ ఫార్మ వ్యవస్థాపక అధ్యక్షులు నెల్లికంటి రాఘవేంద్ర యాదవ్ గురువారం మండలకేంద్రంలో ఒక ప్రకటన ద్వారా ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరుగాలాలు రైతులు ఎండ వానలను సైతం లెక్క చేయకుండా శ్రమించి పండించిన పత్తి పంటను సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో తక్కువ ధరలకు దళారులకు అమ్మి రైతులు నష్టపోతున్నారని అన్నారు. తప్పని పరిస్థితుల్లో రెండు, మూడు పర్యాయాలుగా పత్తి చేనుకు అధిక పెట్టుబడులు పెట్టి మరీ ఎరువులు వాడి రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు. సరైన సమయంలో వర్షాలు లేక పంట దిగుబడి కనీసం ఎకరాకు 6 క్వింటాళ్లు వెళ్లే పరిస్తితి లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతులను దృష్టిలో ఉంచుకొని కనీసం క్వింటా ఒక్కటి రూ.12 వేలు రైతు గిట్టుబాటు ధర ప్రకటించాలని డిమాండ్ చేశారు.

# నేటి నుండి సర్కార్ బడులలో అల్పాహారం

**చండూరు, 5అక్టోబర్, ప్రభాతవార్త:**

బంగారుగడ్డ గ్రామంలో ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఉదయం అల్పాహారాన్ని శుక్రవారం నుండి అందించను న్నారు. స్థానిక ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి ప్రారంభిస్తారు. పేదవిద్యార్థుల ఆకలి తీర్చేందుకు ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని శుక్రవారం నుండి అమలు చేయనున్నారు.



# నప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీఠః ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 5:

ప్రజల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీఠ వేస్తున్నారని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన జీవో నెంబర్ 58,59 ప్రకారం ప్రభుత్వ స్థలాల్లో నివాసముంటున్న పేద ప్రజలకు ఇంటింటికి తిరుగుతూ ఇళ్ల పట్టాలను, కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకో వడంతో పాటు అక్కడికక్కడే సమస్యలను పరిష్కరించే విధంగా ఆదేశించారు. అదే విధంగా మహిళలకు బతుకమ్మచీరలను పంపిణీ చేసి, యువకులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్‌లను అందజేశారు. కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ నల్లగొండ సుధాకర్, మున్సిపాల్ కమీషనర్ కందిమళ్ల వీరారెడ్డి, తహ సీల్దార్ జయశ్రీ, మాజీ మార్కెట్ చైర్మన్ యడవల్లి విజయేందర్‌రెడ్డి, చెరుపల్లి ముత్యాలు, నల్లబోతు వెంకటయ్య, ప్రసాద్‌నాయక్, సురభి రాంబాబు,



అన్వ రుద్దీన్, బాబుద్దీన్, షకీల్, ఎల్లయ్య, సైదాచారి, అంజనేయులు, కాశయ్య, సైదులు, ప్రసాద్, ఏక్బాల్, మొగులయ్య , జానకిరాములు తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాల అభివృద్దే బీఆర్ఎస్ లక్ష్యంః ఎమ్మెల్సీ కోటిరెడ్డి

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 5:

పట్టణాల అభివృద్దే ధ్యేయంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీ 3వ వార్డులో 10 లక్షల సీడీపీ ఎమ్మెల్సీ నిధులతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే, అభివృద్దే ధ్యేయంగా పని చేస్తుం దన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు సుమతిపురుషోత్తం, భగవాన్‌నాయక్, రావుల చినబిక్షం, అన్నెపాక శ్రీనివాస్, వర్ర వెంకట్‌రెడ్డి, రామకృష్ణ, రమేస్,



దాసు, విక్రమ్, మోహన్, కిరణ్‌కుమార్, వెంకటేశ్వర్లు, సంద్యారాము, రావుల రాంబాబు, అవుల సైదులు, సైదులు, మనాది పురుషోత్తం, గౌస్, జానీ, ప్రసాద్, పసుల శ్రీనివాస్, దుండిగల శ్రీను, అలీం, అంజాద్‌ఖాన్, జలీల్‌ఖాన్, శేఖర్, లక్ష్మన్, శ్రీనున, బీమ్లా, బండి రమేష్, మధుచారి, గంగాభవాని తదితరులు పాల్గొన్నారు.

# ముదిరాజ్ ఆత్మగౌరవ సభను జయప్రదం చేయండి

బీబీనగర్, అక్టోబర్ 5 ప్రభాతవార్త



రానున్న ఎన్నికల్లో ముదిరాజ్‌లను విస్మరించిన బిఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని ముదిరాజ్ సంఘాల ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు పిట్టల అశోక్ ముదిరాజ్ డిమాండ్ చేశారు. ఈ నెల 8న పేరెడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించే ముదిరాజ్ ఆత్మగౌరవ సభను జయప్రదం చేయాలని కోరుతూ రూపొం దించిన వాల్ పోస్టర్లను గురువారం ముదిరాజ్‌లతో కలిసి ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌లకు అసెంబ్లీ ఎన్నికల్లో అభ్యర్థులుగా ఒక్క సీటు కేటాయించకుండా విస్మరించిన బిఆర్ ఎస్‌ను రానున్న ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు బిసి–డి నుంచి ఎకు మార్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎర్రోళ్ల క్రిష్ణ, బంటు నరసింహా, కుశంగల గణేష్, దాసమోని వెంకటేశం, అరిగె వెంకటేశం, పసులాది రాంచందర్, వెంకటేశం, అరిగె శ్రీకాంత్, కుశంగుల శంకర్, ప్రేమ్‌కుమార్, నక్కిర్త మురళి, బోయిన క్రిష్ణ, పిట్టల విజయ్ తదితరులున్నారు.

# బతుకమ్మ చీరెల పంపిణీ

చౌటుప్పల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం బతుకమ్మ కానుకలుగా మహిళలకు సమకూర్చిన చీరెలను స్థానిక 10వ వార్డులోని ఎంపిపిఎస్ స్కూల్‌లో స్థానిక కౌన్సిలర్ బొడిగె అరుణ బాలక్రిష్ణ చేతుల మీదుగా మహిళలకు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్ పాల్గొని మహిళలకు చీరెలను పంపిణీ చేస్తూ మాట్లాడుతూ సిఎం కేసిఆర్ ప్రతిష్టాత్మకంగా అంది స్తున్న బతుకమ్మ చీరెలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో 9వ వార్డు కౌన్సిలర్ దండ హిమబిందు అరుణ్‌కుమార్, ఆర్‌పిలు, కాలనీ వాసులు, మహిళలు తదితరులున్నారు.

# అనుముల మండలంలో 21 మందికి కానిస్టేబుల్ ఉద్యోగాలు

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 5:





ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష ఫలితాల్లో అనుముల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 21 మందికి కాని స్టేబుల్ ఉద్యోగాలు వచ్చాయి. మండలంలోని పేరూరు గ్రామానికి చెందిన అర్కపల్లి ప్రశాంత్ సివిల్, మదారిగూడెం గ్రామానికి చెందిన బొమ్ము వంశీ, ఫయాజ్ సివిల్, పులిమామిడి గ్రామంలో మాలే మమత, కందిమళ్ల విక్రాంత్‌రెడ్డి, మైల నాగిరెడ్డి, కొండ శివలు సివిల్, బూరుగు కళ్యాణి ఎక్సైజ్, కొల్లు కోటిరెడ్డి, బానాల వెంకట్‌రెడ్డి, కంపసాటి గణేష్‌లు ఏ.ఆర్. సివిల్, ఇబ్రహీం పేట గ్రామంలో బోలగం మౌనిక, ఎస్.కె.నౌసిన్ సివిల్, వెంకటాద్రి పాలెం గ్రామంలో రావులపాటి ప్రశాంతి, రాగం అనూష సివిల్, కొత్తపల్లి గ్రామంలో కనకరాజు అఖిల సివిల్, హజారీగూడెం గ్రామంలో కుంటిగొర్ల గణేస్ టీఎస్ఎస్‌పీ, చల్మారెడ్డిగూడెం గ్రామంలో బొమ్ము మనోజ్ టీఎస్ఎస్ఎఫ్, రామడుగు గ్రామంలో పాశిలేటి శ్రీను సివిల్‌లను సాధించారు.

# కందుల నవీన్ కుమార్ అనే వ్యక్తి అదృశ్యం

తిప్పర్తి, అక్టోబర్ 05, ప్రభాతవార్త:



తేది 01.10.2023 రోజు మధ్యాహ్నం 3 గంటల సమయంలో మామిడాల గ్రామానికి చెందిన కందుల నవీన్ కుమార్ తండ్రి చారయ్య అను అతడు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా వెళ్లిపోయి ఇప్పటి వరకు తిరిగి రాలేదు. 4వ తేది వరకు ఫోన్ స్విచ్ ఆన్‌గా ఉన్నది ఈరోజు ఉదయం నుండి ఫోన్ స్విచ్ ఆఫ్ అయిందని తండ్రి కందుల చారయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిప్పర్తి ఎస్ఐ ఎన్.ధర్మ కేసు నమోదు చేసి విచారణ చేపట్టనైనది.

# పురుగుల మందు తాగి వ్యక్తి మృతి

తిప్పర్తి, అక్టోబర్ 05, ప్రభాతవార్త:



తేది15.9.2023 రోజు మృతుడు జెర్రిపోతుల సంతోష్ తండ్రి వెంకన్న వయసు 20 సంవత్సరాల కొన్ని రోజుల నుంచి టోల్‌గేట్‌లో పని చేస్తూ వచ్చిన డబ్బులు ఇంట్లో ఇవ్వకుండా తిరుగు తున్నాడు అని తండ్రి మంద లించగా మనస్తాపం చెంది క్షణికావేశంలో ఇంటిలో ఉన్నటువంటి గడ్డి మందు తాగి ఆత్మహత్య ప్రయత్నం చేసినాడు. అదే రోజు సంతోష్‌ను నకిరేకల్ ఏరియా హాస్పిటల్‌కి తీసుకెళ్లి చికిత్స చేయించి తీసుకువచ్చినారు. మూడు రోజుల తర్వాత సీరియస్‌గా ఉండడంతో హైద్రాబాద్‌లో నిమ్స్‌కు తీసుకువెళ్లి తేది 3.10.2023 రోజు డిశ్చార్జ్ చేయించుకొని ఇంటికి తీసుకు రాగా మరల సాయంత్రం అనారోగ్యంగా ఉండడంతో నల్లగొండ గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకెళ్ళగా చికిత్స పొందుతూ గురువారం రోజున ఉదయం 10.56 నిమిషాలకు చనిపోయాడని మృతుని తల్లి నాగమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు తిప్పర్తి ఎస్ఐ ధర్మ కేసు నమోదు చేసి విచారణ చేపట్టనైనది.

# బతుకమ్మ చీరలు క్రీడా కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొల్లం


చిలుకూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త ;

మండలకేంద్రంలోని రైతు వేదికలో గురువారం మహిళలకు చీరలను, యువకులకు క్రీడా సామాగ్రిని కోదాడ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాతనే తెలంగాణ అభివృద్ధి చెందిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం అన్ని రంగాల అభివృద్ధి కొరకు కృషి చేయడం జరుగు తుందన్నారు. మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నా మన్నారు. పంచాయితీ కార్యదరుశలను ఉద్యోగులుగా మార్చినందుకు ఎమ్మెల్యేను సత్కరించారు. రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షులు దొడ్డా సురేష్ బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కోప్షన్ సభ్యులు జానీమియా, సొసైటీ చైర్మన్ అలసకాని జనార్దన్, బాషం సైదులు, నాయకులు బెల్లంకొండ నాగయ్య, తాళ్లూరి శ్రీను, వట్టికూటి నాగయ్య, ఎస్‌కె పాషా, తదితరులుపాల్గొన్నారు.



# ఆరు గ్యారంటీ స్కీములపై ఊరూరా కాంగ్రెస్ ప్రచారం

చిలుకూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త ;



మండలంలోని మాధవగూడెం, పోలేనిగూడెం, బేతవోలు, చెన్నారి గూడెం, ఆచార్యులగూడెం, కొమ్ముబండ తండ, జెర్రిపోతులగూడెం, గ్రామాలలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు అందించే ఆరు గ్యారంటీ స్కీముల పై రెండవ రోజైన గురువారం ఊరూరా ప్రచార కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేకూరు తుందన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భారీ మెజార్టీతో గెలిపించా లని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు యడవెల్లి పుల్లారావు. మండల అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు, మండల ప్రధాన కార్య దర్శి పిండ్రాతి హనుమంతరావు, సీనియర్ నాయకులు బజ్జూరి వెంకటరెడ్డి, ప్రభాకర్, బుడిగం లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# పాలవరం గ్రామ వాసికి డాక్టరేట్

-డాక్టరేట్ ప్రకటించిన ఉస్మానియా యూనివర్సిటీ విద్యాలయం

*అనంతగిరి ప్రభాతవార్త:*



అనంతగిరి మండలం పాలవరం గ్రామానికి చెందిన మట్టపల్లి వీరాంజనేయులు ఉస్మానియా యూనివర్సిటీ విశ్వవిద్యాయం డాక్టరేట్ ప్రకటించింది. తన పరిశోధనలో అధ్య యనంలో భాగంగా మాగ్ని ట్యూడ్ ఆఫ్ జువెనైల్ డేలిక్వేన్సీ ఇన్ తెలంగాణ స్టేట్-ఏ కేస్ స్టడీ ఆఫ్ ఆబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్ వరంగల్ జోన్ అనే అంశంపై చేసిన పరిశోధనకు గాను ఈ డాక్టరేట్ ఆయనను వరించింది. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆచార్యులు వెంకటరమణ పర్యవేక్షణలో పిహెచ్‌డి పూర్తి చేసిన వీరాంజనేయులు గత పది సంవత్సరాలుగా ఖమ్మంలోని కాకతీయ విశ్వవిద్యాలయ పీజీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పార్ట్‌టైంగా సోషల్ వర్క్ డిపార్ట్మెంట్లో అద్యాపకులుగా పనిచేస్తున్నారు. పలు జాతీయ పరిశోధన పత్రాలను ప్రచురించారు. డాక్టరేట్ రావడంతో వీరాంజనేయులను గ్రామస్తులు బంధువులు స్నేహితులు ప్రత్యేకంగా అభినందించారు.

# నియోజకవర్గ అభివృద్ధికి కృషి

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*



నల్లగొండ ఎంపీ ఉత్తమ్ కుమార్ రెడ్డి నిధులతో కోదాడ నియోజకవర్గం మౌలిక సదుపాయాల కల్పనలో అగ్రభాగాన ఉంచుతామని మాజీ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆమె శంకుస్థాపన చేశారు. పట్టణంలోని 19వ వార్డులో ఎంపీ నిధుల ఏడున్నర లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డుకు ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో మౌలిక సదుపాయ కల్పనకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ సాగుపై అవగాహన సదస్సు

*కోదాడ రూరల్ ప్రభాతవార్త:*



మండల పరిధిలోని శిమిర్యాల గ్రామంలో రైతు వేదికలో గురువారం ఆయిల్ ఫామ్ సాగుపై వ్యవసాయాది కారుల ఆధ్వర్యంలో అవ గాహన సదస్సు నిర్వహించ బడింది. ఈ సందర్భంగా వ్యవ సాయ అధికారిని రజిన మాట్లాడుతూ..నీటి వసతి గత రైతులు ఆయిల్‌ఫామ్ సాగుపై దృష్టి పెట్టాలన్నారు. ఈ పంట వల్ల రైతులకు మిగిలిన పంటల కంటే లాభాలు ఏ విధంగా చేకురుతాయో ఆమె వివరించారు. ఆయిల్‌ఫామ్ సాగు విధి విధానాలును ఆమె రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ ఝాన్సి, సర్పంచ్ కొండ శైలజ, ఆయిల్‌ఫామ్ అధికారి వెంకటేష్, రైతు సంఘం కోఆర్డినేటర్ రాంచందర్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# 23వ తేదీనే దసరా పండుగ

*హాలియా, ప్రభాతవార్త. అక్టోబర్ 5:*

ఈనెల 23వ తేదీన దసరా పండుగను జరుపుకోవాలని బ్రాహ్మణ సంఘం సాగర్ నియోజకవర్గ అధ్యక్షులు గోవర్ధన రాఘవాచార్యులు తెలిపారు. గురువారం హాలియాలోని రామాలయంలో నియోజకవర్గ బ్రాహ్మణ సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ ధర్మ శాస్త్రం ప్రామాణికంగా దసరాను 23వ తేదీన నిర్వహించుకోవాలని, 14వ తేదీన ఎంగిలిపువ్వ బతుకమ్మ, 22వ తేదీన సద్దుల బతుకమ్మను ప్రజలు భక్తి శ్రద్ధలతో అనందంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉప్పల శ్రీనివాస్‌శర్మ, ప్రసాద్‌శర్మ, రాయప్రోలు మురళికృష్ణ, రమణశర్మ, రాకేష్‌శర్మ, వినోద్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

# ఛాంపియన్ షిప్ సాధించిన సాగర్ బిసి గురుకుల పాఠశాల విద్యార్థులు

*నాగార్జునసాగర్, అక్టోబర్ 05, ప్రభాతవార్త:*



నాగార్జునసాగర్ బిసి గురుకుల పాఠశాల విద్యార్థులు జిల్లాస్థాయి గురుకుల పాఠశాల అండర్ 14 ఆటల పోటీలలో ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించారు. ఛాంపియన్ సాధించిన విద్యార్థులను ప్రిన్సిపల్ రజనీకాంత్ ఉపాధ్యాయుని అభినందించారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం

*దేవరకొండ,అక్టోబర్ 05, ప్రభాతవార్త:*



ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో దేవరకొండ బస్టాండ్ ఎదురుగా రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మతో శవ యాత్ర చేసి దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యలమల గోపిచంద్ మాట్లాడుతూ.. దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రం పేపర్ లీకులతో, పరీక్షల రద్దులతో మొదటి స్థానంలో నిలిచిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని, గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్ష రెండోసారి రద్దు కావడం ప్రభుత్వం యొక్క నిర్లక్ష్య పూరిత వైఖరి అని మండిపడ్డారు. వెంటనే రాష్ట్ర ముఖ్యమంత్రి దీని పట్ల స్పందించి తప్పిదాలు ఉన్నాయని, గ్రూప్-1 పరీక్షలు ఏ విధంగా అయితే రద్దు చేశారో ఆ తప్పిదాలకు కారణమైనటువంటి టీఎస్పీఎస్సీనీ రద్దు చేసి తప్పిదాలకు కారణమైనటువంటి టీఎస్పీఎస్సీనీ రద్దు చేసి, ఛైర్మన్, సెక్రటరీ, ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి బహిర్గతంగా క్షమాపణ చెప్పి, రాష్ట్రాన్ని పరిపాలించడానికి ఎటువంటి నైతిక బాధ్యత లేదని ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నగర్ సోషల్ మీడియా అంకుల్ శ్రీకాంత్, లింగాల రాకేష్, తులసి రామ్, విక్రమ్, మహిళా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఐఎంఏ నీలగిరి అధ్యక్షులుగా డాక్టర్ అనితరాణి,ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ రమేష్

*నల్లగొండటౌన్,అక్టోబర్ 5, ప్రభాతవార్త*

నీలగిరి ఇండియన్ మెడికల్ అసోసియేషన్,నీలగిరి బ్రాంచికి గురువారం జరిగిన 2023-24 ఎన్నికలలో నల్లగొండ పట్టణానికి చెందిన డాక్టర్ అనితారాణి (ప్రముఖ డెర్మటాలజి) అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయినారు. ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ అర్.రమేష్, కోశాధికారిగా డాక్టర్ ఎం. ప్రవీణ్,ఉపాధ్యక్షులుగా డాక్టర్ రాజేశ్వరీ ప్రవీన్, డాక్టర్ కె.విజయ్‌కుమార్, డాక్టర్ విశ్వజ్యోతి, సహాయ కార్యదర్శిలుగా డాక్టర్ అనూష భరద్వాజ్, డాక్టర్ ఏ.కీర్తిరెడ్డి, డాక్టర్ పి.వినోద్‌కుమార్.ఈ పానెల్ 2023-24 సంవత్సరానికి కోనసాగుతారు.ఈ సందర్భముగా నూతనంగా ఎన్నికైనటువంటి ప్రసిడెంట్ డాక్టర్ అనితా రాణి మాట్లాడుతూ నల్లగొండ ఇండియన్ మెడికల్ అసోషియేషన్ ఆరోగ్య సేవా కార్యక్రమాలు చెపడుతుందని తెలిపారు . ఈ సందర్భముగా నూతనంగా భాద్యతలు చేపట్టిన కమిటిని స్టేట్ కౌన్సిల్ మెంబర్స్ డాక్టర్ కె. సుచరిత, డాక్టర్ పి.వి.ఎన్. మూర్తి, డాక్టర్ సురేష్ కుమార్, సెంట్రల్ కమిటీ మెంబర్స్ డాక్టర్ ఎన్. గోపాల్ రెడ్డి, యం. అనంతరెడ్డి, డాక్టర్ వి.సుధాకర్ అభినందనలు తెలిపారు.








# మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

*నడిగూడెం, అక్టోబర్ 5 ప్రభాతవార్త*




సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మధ్యాహ్న భోజన పథక కార్మికులు చేపట్టిన సమ్మె 8వ రోజుకు చేరింది. సెప్టెంబర్ 28న సమ్మెను ప్రారంభించారు. నడిగూడెంలో గురువారం ఎంఆర్‌పి కార్యాలయం ముందు భోజన పథక కార్మికులు సమ్మె నిర్వహించారు. పలువురు నాయకులు వారి సమ్మెకు సంఘీభావం తెలిపారు. మండల సిఐటియుకన్వీనర్ మల్లెల వెంకన్న మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పెండింగ్ లో ఉన్న భోజన పథక బిల్లులలు చెల్లించాలని కోరారు. పెంచిన వేతనాలను అమలు చేయాలన్నారు.ఈ నెల 9న జరిగే చలో కలెక్టరేట్ కార్యక్రమంలో అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో భోజన పథక కార్మికులు ఉమ, రహీమా, నాగమ్మ, మణెమ్మ, అంజమ్మ, భద్రమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# పల్లె పల్లెలో కొనసాగుతున్న జోరు మనదిరా

*మునగాల, అక్టోబర్ 5, ప్రభాతవార్త:*



కోదాడ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలను తిరుగుతూ గురువారం నాడు మునగాల మండలంలోని కొక్కిరేని, తిమ్మారెడ్డి గూడెం, గణపవరం, మునగాల గ్రామాల్లో పర్యటించిన కోదాడ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు గ్రామాల్లో పర్యటించిన కోదాడ నియోజవకర్గ కాంగ్రెస్ నాయకులు పందిరి నాగిరెడ్డి, ప్రజలను నేరుగా కలిసి ప్రజల సమస్యలపై అవగాహన కలిగించి, రాబోయన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కేంద్ర, రాష్ట్రాలలో అదికారంలోకి వస్తుందన్నారు. ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జలందర్ భగత్‌శ్రీను, ఉపేందర్, హరీస్, బిక్షం, గోవిందమ్మ, తేజ, అంతోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# జర్నలిస్ట్‌పై దాడి చేసిన వారిపై కేసు నమోదు

*నాగార్జునసాగర్, అక్టోబర్ 05, ప్రభాతవార్త:*

జర్నలిస్టుపై దాడి జరిగిన సంఘటన నాగార్జునసాగర్ పైలాన్ కాలనీలో చోటు చేసుకుంది. ఆ సంఘటన 29.09.2023న సాయంత్రం 6 గంటల సమయంలో పైలాన్ కాలనీకి చెందిన సిహెచ్ సాయి కృష్ణ అనే ప్రెస్ రిపోర్టర్ తన ఇంటి దగ్గర నుండి బస్టాండ్‌కు వెళ్ళే క్రమంలో పిల్లర్ వద్దకు రాగానే పైన్ కాలనీకి చెందిన ఉపేందర్ అనే వ్యక్తి సాయికృష్ణను అడ్డగించి బిసి కాలనీలో జరిగిన వినాయకుని లడ్డూ వేలం పాట, నిమజ్జనం సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని న్యూస్ పేపర్‌లో తన పేరు ఎందుకు రాయలేదని అసభ్య పదజాలంతో దూషిస్తూ చేయితో తన చెంపపై బలంగా కొట్టడం జరిగింది. ఇట్టి ఫిర్యాదుపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టడం జరిగింది. అదేవిధంగా భవిష్యత్తులో ఎవరైనా జర్నలిస్టులపై దాడి చేసినట్లయితే వారిపై కేసు నమోదు చేసి చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోబడుతాయని ఎస్ఐ సంపత్ గౌడ్ తెలిపారు.

# ప్రాథమిక సహకార సంఘం నూతన గోదాం ప్రారంభోత్సవం

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయ ఆవరణలో జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ కరీంనగర్ వారి ఆత్మ సహాయంతో ఎంఎస్సీ పథకం ద్వారా నాబార్డ్ నిధులు 38 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించిన నూతన గోదామును తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ అధ్యక్షులు స్థానిక ఎమ్మెల్యే సంయుక్తంగా గురువారం ప్రారంభించడం జరిగింది. వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాకముందు గోదాముల సామర్థ్యం తక్కువగా ఉండేదని కేవలం 23 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం మాత్రమే ఉండేవని తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 70 లక్షల మెట్రిక్ టన్నుల గోదాములు నిర్మాణం చేసుకున్నామని ముఖ్య మంత్రి మందుచూపుతోనే గోదాముల సామర్థ్యం పెంచుకున్నామని దేశం నీటి యాజమాన్య పద్ధతులను తెలుసుకోవాలంటే తెలంగాణకు వెళ్లి నేర్చుకోవాల్సిందేనని పలు రాష్ట్రాల వాళ్లు మన



రాష్ట్రం వైపు చూస్తున్నారని ఈ ఘనత కేవలం మన తెలంగాణ రాష్ట్రానికి మాత్రమే దక్కుతుందని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. సహకార సంఘాలను బలోపేతం చేసి ప్రస్తుతం సహకార బ్యాంకులలో ఆన్‌లైన్ విధానాలను రూపొందిస్తున్నామని కామన్ సర్వీసెస్ సెంటర్లను కూడా తీసుకొస్తున్నామని, మునుపు ఎన్నడూ లేని విధంగా సహకార సంఘాల ద్వారా అత్యధికంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకొని రైతుల వద్ద ధాన్యాన్ని కొని సులభతరం చేస్తున్నామని అన్నారు. స్వర్గీయ కాల్వ రామచంద్రారెడ్డి కుటుంబం కార్యాలయం గోదాం నిర్మాణానికి 6 గంటల భూమిని విరాళంగా ఇవ్వడం జరిగిందని వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార అపెక్స్ బ్యాంక్ అధ్యక్షులు కొండూరి రవీందర్‌రావు, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి, జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, ఎంపిపి న్యూనేటి సంపత్‌కుమార్ యాదవ్, స్థానిక సర్పంచ్ ఆడెపు శ్రీదేవి, సొసైటీ చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, వైస్ చైర్మన్ కామెడీ సంధ్య, సొసైటీ డైరెక్టర్లు నాబార్డ్ డీడీఎం జయప్రకాష్, కేడీసీసీ బి.మేనేజర్ కరుణశ్రీ, సీఈవో కోలేటి శ్రీనివాస్, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, ఉపసర్పంచ్‌లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు బిఆర్ఎస్ సంక్షేమ పథకాలు

**- ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి**

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :**

గడపగడపకు బిఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు అందుతున్నాయని ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అంకంపల్లి మడిపల్లికాలనీ, గ్రామంలో గడపగడపకు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి పనులను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దాసరి మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలు సీఎం కేసీఆర్ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రైతుబంధు బీమా ఉచిత విద్యుత్ కళ్యాణలక్ష్మి షాదీ ముబారక్ సంక్షేమ పథకాలతోపాటు రాష్ట్రాన్ని అభివృద్ధి లో పరుగులు పెట్టిస్తున్నాడని అన్నారు. రాష్ట్ర ప్రజలకు సీఎం కేసీఆర్ అంటే నమ్మకమని ఆ నమ్మకంతోనే రాష్ట్రంలో పెద్దపల్లిలో మూడోసారి కూడా గులాబీ పార్టీని గెలిపిస్తారని ఆశాభం వ్యక్తం చేశారు. పెద్దపల్లి నియోజకవర్గంలో మునుపెన్నడిలేని విధంగా పార్టీలకు అతీతంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నామన్నారు. మరోసారి ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ బిజెపి పార్టీల బూటకపు హామీలతో మభ్యపెట్టి ప్రయత్నాలు చేసిన అసలైన అభివృద్ధి కండ్ల కట్టినట్లు చూపించిన బిఆర్ఎస్ కె ప్రజలు మద్దతు ఉంటుందని పేర్కొన్నారు.



గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే దాసరికి స్థానిక ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నూనెటి సంపత్‌యాదవ్, జెడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గొడుగు రాజ కొమురయ్య యాదవ్, స్థానిక సర్పంచులు ఆకుల చిరంజీవి, తీగల స్వప్న, రాణి, మంద రమ, ఎంపిటిసి సంపత్, నాయకులు జిన్న రామచంద్రారెడ్డి, శిలారపు మల్లయ్య, వెంకన్న, నాగరాజు, మోహన్, నాంసాని నాగరాజు, ఆకుల వివేక్‌పటేల్, కాసర్ల తిరుపతి, బండారి కనకయ, నర్సింగ్, గట్టు సంపత్, కూకట్ల నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 8న చలో హైదరాబాద్ ముదిరాజుల మహాసభ

**కాల్వశ్రీరాంపూర్,ప్రభాతావార్త :**



ఈ నెల 8న చలో హైదరాబాద్ ముదిరాజుల ముదిరాజ్‌ల ఆత్మగౌరవ సభకు మండలంలోని ఆయా గ్రామాల ముదిరాజులు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని మత్స్య సహకార సంఘం జిల్లా డైరెక్టర్ బొజ్జం సారయ్య, ఉమ్మడి జిల్లా మాజీ డైరెక్టర్ రేకుల రఘులు కోరారు. మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం సభ్యులు గురువారం ముదిరాజుల ఆత్మగౌరవ సభ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకతీతంగా ముదిరాజ్ కులస్థులు అధధిక సంఖ్యలో పాల్గొని పాల్గొని తమ సత్తా చాటి రాజకీయ పార్టీల్లో జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో సీట్లు తమ హక్కులు సాధించుకుందామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు కలవేన రమేష్, మండల ఉపాధ్యక్షులు కందుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి యాదగిరి శ్రీను, కార్యదర్శి చిక్కుల సాంబయ్య, ప్రచార కార్యదర్శి పులి రవి, సలహాదారులు పిట్టల శంకర్, గ్రామశాఖ అధ్యక్షులు గట్టు శంకర్, దాసరి మల్లేష్, ఊదరి పోశాలు, తదితరులు పాల్గొన్నారు.

# అక్కిపల్లి శివజ్యోతికి గురుబ్రహ్మ అవార్డు ప్రధానం

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

ఎలిగేడు మండలంలోని సుల్తాన్‌పూర్ గ్రామానికి చెందిన అక్కినపల్లి శివజ్యోతి నాగరాజు లకు అకాడమిక్ అచ్చుమెంట్ అవార్డు అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్లఓ సమతా గోపాల నిలయంలో వరల్డ్ టీచర్స్ డే సందర్భంగా గురుబ్రహ్మ అవార్డు ముఖ్య అతిథులు ప్రభుత్వ అధికారి ఐఏఎస్ హోదా కమిర్షియల్ టాక్సెస్ డిప్యూటీ కమిషనర్, డాక్టర్ చింతల శ్రీనివాస్ చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎడ్యుకేషన్ అకాడమీ స్థాపించి ఎందరో విద్యార్థులను తీర్చిదిద్దడమే కాక భరోసా స్వచ్ఛంద సేవ సంస్థ స్థాపించి ఎంతోమందికి సమాజసేవకురాలుగా పనిచేస్తున్నందకు ఈ గురు బ్రహ్మ అవార్డు ఆమెకు అందజేయడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ చైర్మన్ జి.శ్రీధర్‌బాబు, డాక్టర్ సిహెచ్ వెంకట చారి, జయప్రకాష్ నాయర్, డాక్టర్ త్రిమూర్తి, తదితరులు పాల్గొన్నారు. అవార్డు అందుకున్న శివజ్యోతి, నాగరాజులను పలువురు గ్రామస్థులు అభినందనించారు.



# మండలంలోని యువత పోలీస్ కానిస్టేబుల్‌గా ఎంపిక

**జూలపల్లి,ప్రభాతవార్త :**





జూలపల్లి మండలంలోని కుమ్మరికుంట, అబ్బాపూర్, జూలపల్లి, తేలుకుంట, వడుకాపూర్ పలు గ్రామాలకు చెందిన యువతీ, యువకులు కానిస్టేబుల్‌గా ఎంపికైనారు. ఎంపికైన వారిలో జూలపల్లి గ్రామానికి చెందిన మల్లెతుల శేఖర్, సాగర్, కొండ కళ్యాణ్, దొడ్ల సుస్మీత(సోనీ), కాల్వ వెంకటేష్, అబ్బాపూర్ గ్రామానికి చెందిన గోరువంతుల సాయికుమార్, గాండ్ల నరేష్, కుమ్మరిక కుంటకు చెందిన తమ్మడవేణి అక్షిత, కత్తెర్ల రవికుమార్, తేలుకుంట గ్రామానికి చెందిన కోడూరి సురేష్, తడ్కపెల్లి అనిల్, వడుకాపూర్ గ్రామానికి చెందిన వేల్పుల నాగరాజు, అరికోళ్ల వంశీకృష్ణ, అరికోళ్ల హరికృష్ణ వీరందరిది వ్యవ సాయ ఆధారిత కుటుంబం కొంతమంది విద్యార్థులు కూలి బిడ్డలు వీరి తల్లిదండ్రులు రెక్క ఆడితే డొక్కాడని కుటుంబాలు కానిస్టేబుల్‌గా ఎన్ని కవ్వడం మండలానికి గర్వకారణం అని మండల నాయకులు, గ్రామప్రజలు వీరికి అభినందనలు తెలిపారు.

# లాలపల్లెరెడ్డి సంఘం చైర్మన్‌గా మల్లారెడ్డి

**ఎలిగేడు,ప్రభావార్త :**



ఎలిగేడు మండలం లాలపల్లె గ్రామరెడ్డి సంఘం నూతన కార్యవర్గాన్ని ప్రకటించుకున్నారు. రెడ్డి సంఘం చైర్మన్‌గా బద్దం మల్లారెడ్డి వైస్ చైర్మన్‌గా గడ్డం లింగారెడ్డి, కోశాధికారిగా ఏలేటి అశోక్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా రవీందర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, లచ్చిరెడ్డి, తిరుపతిరెడ్డి, కిషన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం రవీందర్‌రెడ్డి తమ ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రతి సంవ త్సరం దసరా ముందు నూతన కార్య వర్గాన్ని ప్రకటించుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ నూతన కమిటీ రెడ్డి సంఘం భవనానికి శంకుస్థాపన చేస్తారని ఆశిస్తున్నట్లు రెడ్డి సంఘం నాయకులు అన్నారు.

# వెంకట్స్వామి జయంతి వేడుకలు

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



కేంద్ర మాజీ మంత్రి కాక వెంకటస్వామి జయంతి వేడుకల్ని గొట్టెముక్కుల సురేష్‌రెడ్డి, జిఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఎలిగేడులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాకా చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ప్రభుత్వ ఆసు పత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు భాస్కర్‌రెడ్డి, కవ్వపల్లి భాస్కర్, కవ్వంపల్లి సదయ్య, శశికుమార్, వంశీ, వెంకటేష్, సందీప్, కిరణ్, రమేష్ పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ

**ఎలిగేడు,ప్రభాతవార్త :**



ఎలిగేడు మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ఆడబిడ్డలకు చీరలను పంపిణీ చేసి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దన్నయ్య గుర్తింపు పొందుతున్నాడు. ఈ కార్యక్రమంలో ఎంపిపి స్రవంతి, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మండిగ రేణుక రాజనరసయ్య, సర్పంచులు సింధుజ, మాడ కొండల్‌రెడ్డి, సింగిరెడ్డి ఎల్లవ్వ, వెంకటేశ్వరరావు, గొల్లే కావేరి భూమేష్‌లతో పాటు అధికారులు అంగన్వాడి కార్యకర్తలు, మహిళా సంఘం నాయకులు, కార్యదర్శులు, డీలర్లు పాల్గొన్నారు.

# బీఎస్పీ టికెట్ స్థానికుడికే ఇవ్వండి

**-బయటి వ్యక్తికి ఎమ్మెల్యే టికెట్ అవకాశం కల్పించడం సరైనది కాదు,**

**-మేము సహకరించాం అంటూ డిమాండ్**

**-రమేష్ నాయక్ అధ్యక్షతన బీఎస్పీ పార్టీ వివిధ మండలాల అధ్యక్షుల సమావేశం**



*దేవరకొండ,అక్టోబర్ 05, ప్రభాతవార్త:*

దేవరకొండ నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజా సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తూ బీఎస్పీ పార్టీ బలోపేతం కోసం కృషిచేసిన బీఎస్పీ పార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు రామావత్ రమేష్ నాయక్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని బిఎస్పి పార్టీ వివిధ మండలాల అధ్యక్షులు డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలో ఐబి బంగ్లాలో పట్టణ అధ్యక్షుడు అట్టికేశ్వరం దయాకర్ ఆధ్వర్యంలో రామావత్ రమేష్ నాయక్ అధ్యక్షతన నియోజకవర్గ ముఖ్య నాయకులు సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నాన్ లోకల్ వ్యక్తికి ఎమ్మెల్యే టికెట్ ఇవ్వడం సరైనది కాదని స్థానిక వ్యక్తి అయిన రామావతు రమేష్ నాయక్ ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ నేన్నునాను అంటూ అండగా నిలిచి బీఎస్పీ పార్టీ బలోపేతంతో పాటు బీఎస్పీ పార్టీ అంటే రామావత్ రమేష్ నాయక్ అనే విధంగా పేరు తెచ్చుకున్న స్థానికుడైన రమేష్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇవ్వాలని అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. లేనియెడల బీఎస్పీ నియోజకవర్గం క్యాడర్ అంత ఏకమై రమేష్‌తో కదులుతుందని అన్నారు. ఇప్పటికైనా పార్టీ అధిష్టానం సత్తా ఉన్న నేత రమేష్‌ను గుర్తించి ఎమ్మెల్యే టికెట్ అవకాశం ఇవ్వాలని, బయటి వ్యక్తులకు అవకాశం ఇస్తే మేము సహకరించమని అన్నారు. స్థానికులు ఎవరికైనా ఎమ్మెల్యే టికెట్ అవకాశం ఇచ్చినా బిఎస్పి కార్యకర్తలమంతా కష్టపడి పని చేస్తాం అంటూ సమావేశంలో పాల్గొన్న బీఎస్పీ నేతలు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో రామావత్ రమేష్ నాయక్, చింతపల్లి మండల అధ్యక్షుడు ముదికొండ మొగిలయ్య, కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు గ్యార యాదగిరి, నేరేడుగొమ్ము మండల అధ్యక్షుడు రావులపల్లి ఆంజనేయులు, చందంపేట మండల అధ్యక్షుడు కేతావత్ మంగూలాల్ నాయక్, అంజి, వెంకట్, శ్రీరాములు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# పోరాటంతో అంగన్వాడీ హక్కులు సాధన

**-నేటి నుంచి సమ్మె విరమణ**

**-పల్లా దేవేందర్ రెడ్డి**

*దేవరకొండ,అక్టోబర్ 05, ప్రభాతవార్త:*



అంగన్వాడీలు తమ హక్కుల సాధన కోసం 24రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేసి పోరాడి సాధించుకోవడం జరిగిందని ఏఐటియూసి రాష్ట్ర కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, పేర్కొన్నారు. నాలుగో తేదీన వేలాది మంది అంగన్వాడీలతో చలో హైదరాబాద్ సందర్భంగా మంత్రులతో జరిగిన చర్చల అనంతరం కొన్ని డిమాండ్లు ఒప్పుకున్న సందర్భంగా గురువారం నుంచి అంగన్వాడీల విధులకు, హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా దేవరకొండ ప్రాజెక్ట్ టీచర్లు ఆయాలు మినీ టీచర్లు సిడిపిఓ కతీజాకు జాయినింగ్ లెటర్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ..అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని 24రోజులుగా చేస్తున్న సమ్మె ఫలితంగా రాష్ట్ర మంత్రులు హరీష్‌రావు సత్యవతి రాథోడ్ జాయింట్ యాక్షన్ కమిటీతో బుధవారం చర్చలు జరిపిన అనంతరం రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్‌కు రూ.2లక్షలు ఆయాకు రూ.1లక్ష ఇస్తామని రెండు లక్షల ప్రమాద బీమా, అమలు చేస్తామని హామీ ఇచ్చారు. వేతనం పెంపు ఇతర అంశాలను కూడా పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. 24 రోజులుగా అధికారులు ఎన్ని రకాల ఇబ్బందులు పెట్టినా మొక్కవోని ధైర్యంతో అంగన్వాడీలు ఇన్ని రోజులు పోరాటం పడిపారని పేర్కొన్నారు. రాబోయేకాలంలో మిగతా డిమాండ్ల సాధన కోసం ఉద్యమిస్తామని అన్నారు. ఈ సమ్మె కాలంలో ఆర్థికంగా, హార్థికంగా సహాయ సహకారాలు అందించిన వారికి మరియు పత్రికా విలేకరులకు వివిధ రాజకీయ పార్టీల నాయకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్, హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు వనం రాధిక, తిప్పర్తి మమత, అరుణ, శంతబాయి, సుజాత, నాగమణి, మహిత, స్వప్న, విజయలక్ష్మి, అనిత, ప్రభావతి, సువార్త, మంగ, కవిత తదితరులు పాల్గొన్నారు.

## యువత స్వశక్తితో ఎదగాలి

**-కుంభం శ్రీశైలం గౌడ్**

**చింతపల్లి, అక్టోబర్ 05, ప్రభాతవార్త:**యువత స్వశక్తితో ఎదగాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్ అన్నారు. గురువారం చింతపల్లి మండలం కుర్మేడు ఎక్స్ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన ఏ ఎల్ ఎస్ మోటార్స్ అండ్ సర్వీసింగ్ సెంటర్‌ను ప్రారంభించి మాట్లాడుతూ..యువత ఉన్నతమైన లక్ష్యాలను ఏర్పచుకుని స్వశక్తితో వాటిని సాధించేలా కష్టపడాలన్నారు. నేటి యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి సమాజ అభివృద్దిలో భాగస్వాములు కావాలన్నారు. అవకాశాలను సృష్టించు కుంటూ స్వయం ఉపాధి పొందెలా వ్యాపారాలు ప్రారంభించడం అభినందనీయం అన్నారు. కుర్మేడు వ్యాపార కూడలిగా రూపాంతరం చెందుతుందన్నారు. నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ప్రజల మన్నలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు చాంద్ బాషా, జగన్, గౌస్ పాషా, బీమయ్య, చిన్న సోమప్ప పాల్గొన్నారు.



## అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించినందుకు ప్రభుత్వానికి ధన్యవాదాలు

**-ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమతమ్మ**

*చింతపల్లి,అక్టోబర్ 05, ప్రభాతవార్త:*



అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్‌ల సమస్యలు పరిష్కరించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ఏఐటీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు యడమ సుమలత ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. తమ డిమాండ్‌ల సాధనకై గత కొన్ని రోజులుగా ఆందోళన చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది సమ్మె విరమించడం శుభపరిణామమని, వారికి 5 శాతం ఐఆర్, టీచర్‌లకు రూ.2లక్షలు, ఆయాలకు రూ.1లక్ష మేర ఉద్యోగ విరమణ ప్రోత్సాహకాలు అందించేందుకు మంత్రులు హరీష్‌రావు, సత్యవతిరాథోడ్ అంగీకరించినట్లు జేఏసీ నేతలు తెలిపారని అన్నారు. అలాగే వేసవి సెలవుల మంజూరు, పీఆర్సీ వేతన సవరణ, భీమా రూ.2లక్షలు, పెండింగ్ ఇంటి అద్దెలు, గ్యాస్ బిల్లులు, సమ్మె కాలానికి జీతం చెల్లించనున్నారని పేర్కొన్నారు.




## డిండి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా మారుస్తా

**దేవరకొండ ఎమ్మెల్యే,బిఆర్ఎస్‌పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రవీంద్రకుమార్**

*డిండి, అక్టోబర్ 5 ప్రభాతవార్త*



డిండి పట్టణంలో కాంతివంతమైన వెలుగులతో అభివృద్ధిలో ముందుకు వెళుతుందని దేవరకొండ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం డిండి పట్టణంలో సెంట్రల్ లైటింగ్‌ను ఎమ్మెల్యే రవీంద్రకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణాలలో వెలుగులు విరాజిల్లుతున్నాయి అని ఆయన తెలిపారు. ప్రతి పట్టణంలో ఎల్ఈడి కాంతులు విరాజిలనున్నాయన్నారు. పట్టణాన్ని సర్వాంగ సుందరంగా మారుస్తా అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మాధవరం సునీతజనార్దన్‌రావు, రైతుబంధు అధ్యక్షుడు రాజినేని వెంకటేశ్వర్‌రావు, స్థానిక సర్పంచి మేకల సాయమ్మ కాశన్న, పిఎసిఎస్ చైర్మన్లు మాధవరం శ్రీనివాస్‌రావు, తుంనాగార్జున్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పేర్వాల జంగారెడ్డి, బిఆర్ఎస్ మండల యువజన విభాగం అధ్యక్షుడు మల్‌రెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, అవిరినేని గోపాల్‌రావు, మత్స్య సహకార సొసైటీ చైర్మన్ మేకల కాశన్న ఎంపీటీసీలు వెంకటయ్య, రాధిక,గ్రామ అధ్యక్షుడు గిరమోని శ్రీను, భగవంతరావు, గొడుగు వెంకటయ్య, తండు చంద్రయ్య,గుర్రం రాములు, శ్రీనివాస్‌గౌడ్, కలిమ్, ఈశ్వరయ్య, తిరపతయ్య, బొడ్డుపల్లి జయంత్, తండు వెంకటయ్య, శ్రీను, సురేష్ పాల్గొన్నారు.

## గృహలక్ష్మితో పేదల ఇండ్ల నిర్మాణం ఎమ్మెల్యే ఎమ్మెల్యే చిరుమర్తి

*కట్టంగూర్, అక్టోబర్ 5 ప్రభాతవార్త*



గృహలక్ష్మి పథకం ద్వారా నిరుపేద కుటుంబాల ఇంటికళ నెరవేరనుందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఫంక్షన్‌హాల్‌లో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గృహలక్ష్మి లబ్ధిదారులకు పట్టాలను స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మి పథకం ద్వారా కట్టంగూర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 277 మంది లబ్ధిదారులకు మేలు చేకూరందని, త్వరలోనే మరో విడత రానుందని చెప్పారు. అనంతరం బతుకమ్మ, మండలంలోని అన్ని గ్రామా పంచాయతీ క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్ ను పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పోగుల నర్సింహా, పిఏసిఎస్ చైర్మన్ నూక సైదులు, ఎంపిడిఓ పోరెండ్ల సునీత, మండల వైద్యాధికారిణి బి.శ్వేత, ఎపిఎం చౌగోని వినోద, మండలపార్టీ అధ్యక్ష,కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, గుర్రం సైదులు, వడ్డె పురుషోత్తంరెడ్డి, బీరెల్లి రాజ్యలక్ష్మిప్రసాద్, చెరుకు నర్సింహ,పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటు వేయాలి

**చిట్యాల, అక్టోబర్ 05, ప్రభాతవార్త:**

చిట్యాల మున్సిపాలిటీలో జరిగిన అభివృద్ధిని చూసి తనను మరోసారి ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కోరారు. గురువారం ఒక కోటి 43లక్షలతో నిర్మించిన వైకుంఠధామంను ప్రారంభించారు. ఒకటో వార్డు శివనేనిగూడెం గ్రామంలో రూ. 20లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు, రూ.15లక్షలతో నిర్మించతలపెట్టిన మురికి కాలువ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్ జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీష రెడ్డి సహకారంతో నూతనంగా ఏర్పడ్డ మున్సిపాలిటీకి 30కోట్ల నిధులను తీసుకువచ్చి జిల్లాలోని నెంబర్ వన్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దిన్నట్లు ఆయన తెలిపారు. అందరి సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధి పథంలో తీసు కెళ్తామని తెలిపారు. కల్లిబొల్లి మాటలతో, మాయ మాటలతో కొంతమంది ఎన్నికలకు మీ ముందుకు వస్తున్నారని వారిని నమ్మవద్దని సంక్షేమ పథకాలు అమలుకు బిఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, కమీషనర్ రామ్‌దుర్గారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరేళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు, బెల్లి సత్తయ్య, జిట్ట పద్మ, బొందయ్య, సిలివేరు మౌనిక శేఖర్, కోనేటి కృష్ణ, పాటి



మాధవరెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ మెండే సైదులు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, వనమా వెంకటేశ్వర్లు, శీలా సత్యనారాయణ, వేలుపల్లి వెంకటేశ్వర్లు, దాసరి నరసింహ, గుండెబోయిన సైదులు, జిట్టా చంద్రకాంత్, చిత్రగంటి ప్రవీణ్, జయారపు శివప్రసాద్, జోగు శ్రీకాంత్, ముబీన్ తదితరులు ఉన్నారు.

## నకిరేకల్ వార్త

# సమస్యల పరిష్కారం కోసం వినతిపత్రం అందజేత

**చిట్యాల, అక్టోబర్ 05, ప్రభాతవార్త:**



మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గురువారం ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యకు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు నారబోయిన శ్రీనివాస్ మధ్యాహ్న భోజన కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికుల సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానని, ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేడి హంస, బొబ్బిళ్ళ అరుణ, జ్యోతి సునీత, కిష్టమ్మ, హేమలత, అండాలు, వసంత, విజయ, అనసూయ, అలివేలు, పద్మ, వాణి, జయమ్మ, కలమ్మ, పాల్గొన్నారు.

# చిరుమర్తి లింగయ్యకు వచ్చే ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెప్తారు : కంపసాటి శ్రీనివాస్ యాదవ్

**కేతేపల్లి, అక్టోబర్ 05, ప్రభాతవార్త:**



3.10.2023 రోజున పంపిణి చేసిన గృహలక్ష్మి పట్టాలపై కేతేపల్లి మండల కొర్లపహాడ్ సందీప్ దాబా దగ్గర కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంపసాటి శ్రీనివాస్ యాదవ్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. వారు మాట్లాడుతూ నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య బెదిరంపు బ్లాక్మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ కడుపేదలకు ఇవ్వాల్సిన గృహలక్ష్మి ఇండ్లు పూర్తిగా నియమ నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి ఎంక్వైరీ చేయకుండా ఇష్టారాజ్యంగా బిఆర్ఎస్ కార్యకర్తలకే ఇస్తూ అధికార దుర్వినియోగంకు పాల్పడుతున్న చిరుమర్తి లింగయ్యకు వచ్చే ఎన్నికలలో ప్రజలే బుద్ధి చెప్తారని వారు అన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పెరుమాళ్ళ శేఖర్, మాజీ జెడ్పిటిసి జటంగి వెంకట నర్సయ్య యాదవ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లి అంజన్‌యాదవ్, బొప్పారం గ్రామ శాఖ అధ్యక్షులు దుర్గం నాగేంద్రబాబు, ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వినాయక నవరాత్రి ఉత్సవాలు

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**



గత పదిహేను రోజులుగా గ్రామస్థుల పూజలందుకుంటున్న మండంలోని మాండ్ర గ్రామంలో శివాజి యూత్ మరియు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో వినాయక నవరాత్రి ఉత్సవాలకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు ఉత్తరపల్లి నర్సింహ్మాచార్యులును ఆయా యూత్ అసోసియేషన్ సభ్యులు ఘనంగా సన్మానించారు. శాస్త్రోక్తంగా పూజలు నిర్వహిస్తూ ఎన్నో ఆధ్యాత్మిక విషయాలను తెలుపుతూ ఉత్సవాలను ఘనంగా నిర్వహింపచేస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో బండ శ్రీకాంత్ రెడ్డి, తరాల శ్రీనివాస్, పంగ నవీన్, పిండి రాములు, వడ్డేపల్లి రామలింగయ్య, దొండ నర్సింహ్మా, సద్దల నర్సింహ్మా, గుండె రవి, మహేశ్వరి, భిక్షం, రామలింగయ్య, నరేష్, లింగస్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన మౌనిక

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**



ఉద్యోగం పురుష లక్షణం అనేది పాత సామేత నేటి సమాజంలో స్త్రీలు కూడా పురుషులకు సమానంగా అన్ని రంగాలలో ఎదుగుతూ ఉద్యోగాలను సాధిస్తున్నారు. వారి ఉత్తమ ప్రతిభకు ప్రతీకగా అన్ని రంగాలలో ఉద్యోగాలు పట్టం కడుతున్నాయి. ఇటువంటి సమయంలో ఒకటి కాదు రెండు ఉద్యోగాలలో తన ప్రతిభను చాటుకుని సొంతం చేసుకుంది మౌనిక .వివరాలలోకి వెళ్ళగా మండలంలోని గోపలాయిపల్లి గ్రామానికి చెందిన మచ్చ మౌనిక ఇటీవలి వెలువరిన సెంట్రల్ కానిస్టేబుల్ ఫలితాల్లో బార్డర్ సెక్యూరిటీ ఫోర్స్ (బిఎస్ఎఫ్) లో సెలెక్ట్ అయ్యింది. ఈ నెల 27న ట్రైనింగ్‌కు వెళ్ళవలసి ఉండగా తాజాగా స్టేట్ కానిస్టేబుల్ ఫలితాలలో కూడా ఏఆర్‌గా అర్హత సాధించి ఉద్యోగం పొందింది. ఎంతో మందికి కలగానే ఉన్న బిఎస్ఎఫ్, స్టేట్ కానిస్టేబుల్ రెండింటిలో ఉత్తమ ప్రతిభ కరబరిచి ఉద్యోగం సాధించిన మౌనిక విజయానికి ఆమె తల్లిదండ్రులు, మిత్రులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

# బైక్ ర్యాలీని విజయవంతం చేయాలి

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

ఇటీవలి కాంగ్రెకస్ పార్టీలో చేరి పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా తొలిసారి నియోజకవర్గంలో పర్యటించనున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బైక్ ర్యాలీతో ఆయనకు ఘన స్వాగతం పలకాలని అనంతరం నకిరేకల్‌లో ఏర్పాటు చేయనున్న భారీ బహిరంగ సభలో పాల్గొని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య , టౌన్ అధ్యక్షుడు జెరిపోతుల భరత్ గౌడ్‌లు పిలుపునిచ్చారు. పార్టీకి చెందిన గ్రామశాఖ అధ్యక్షులు, కమిటి సభ్యులు, తాజా మాజి ప్రజాప్రతినిధులు, వివిధ అనుబంధ శాఖల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన కోరారు.

# మృతుని కుటుంబానికి "చేయూత " భరోసా

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**

ఇటీవలి అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామానికి చెందిన చెన్నారపు వెంకటయ్య మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ గురువారం ఆయన నివాసానికి వెళ్ళి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. రూ.15వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసాను కల్పించారు. కార్యక్రమంలో ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య, సర్పంచ్ యానాల మాధవి అశోక్ రెడ్డి, స్థానిక నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# పద్మశాలి సంక్షేమానికి కృషి

**చిట్యాల, అక్టోబర్ 05, ప్రభాతవార్త:**



పద్మశాలి సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం పట్టణంలో పద్మశాలి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. భక్తమార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం స్థలంలో నిర్మించనున్న సంక్షేమ భవనానికి రూ. 20లక్షలు నిధులను మంజూరు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ చెరుపల్లి సీతా రాములు, చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, మార్కెట్ కమిటి చైర్మన్ జడల ఆదిమల్లయ్య యాదవ్, వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, పాటి మాధవరెడ్డి, పొన్నం లక్ష్మయ్య, పద్మశాలి సంక్షేమ సంఘం బాధ్యులు జెల్లా మనోహర్, గంజి వెంకటేశం, కుకుడాల గోవర్దన్, చిలుకూరి ప్రసాద్, మిర్యాల ప్రకాశ్, సత్తయ్య, వలకీర్తి రమేష్, పెద్ది నరేందర్, ఇనుగంటి కృష్ణయ్య, కస్తూరి కృష్ణమోహన్ తదితరులు ఉన్నారు.

# నర్సింహ్మాను పరామర్శించిన మనోజ్

**నార్కట్‌పల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త**



నార్కట్‌పల్లి పట్టణానికి చెందిన వడ్డెగోని నర్సింహ్మాగౌడ్ ఇటీవలి అనారోగ్యంతో గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయించుకుని హైద్రాబాదులో విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ గురువారం హైద్రాబాదులో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# రాష్ట్రంలో అభివృద్ధి చూసి విపక్షాలకు వణుకు పుట్టింది: జగదీష్‌రెడ్డి

పెన్‌పహాడ్, అక్టోబర్ 5, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో అన్ని విధాలుగా జరుగుతున్న అభివృద్ధిని చూసి విపక్ష నాయకులకు వణుకు పుడుతోందని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని చీదేళ్ల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ నిధులతో ఏర్పాటు చేసిన 9 కోట్ల 70 లక్షల అంచనా విలువ గల 10 వేల మెట్రిక్ టన్నుల గోదాము నిర్మాణానికి శంకుస్థాపన శిలాఫలకాన్ని ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ విప్లవాత్మక నిర్ణయాలతో రాష్ట్రంలో వ్యవసాయ సుభిక్షంగా మారిందని దేశంలో అన్ని రాష్ట్రల కంటే పంట ఉత్పత్తి సామర్థ్యం రాష్ట్రంలో భారీగా పెరిగిందని అందుకు అనుగుణంగా గోదాముల సామర్థ్యం పెంపుపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి పెట్టిందని అందుకే కొత్తగా గోదాముల నిర్మాణం చేపట్టిందని అన్నారు. అనంతరం గ్రామంలో సీడీపీ నిధులు రూ.5.50 లక్షల ద్వారా ఏర్పాటు చేసిన ప్రయాణికుల ప్రాంగణంను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది బిక్షం, సింగిల్ విండో చైర్మన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతల జానకిరాంరెడ్డి, సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి, ఎంపీటీసీ జూలకంటి



వెంకటరెడ్డి, నాయకులు వెన్న గోపిరెడ్డి, అమృత రెడ్డి, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, సూదిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కీర్తి వెంకటరావు, చింత రాంబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

-ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

గుండాల ప్రభాతవార్త : గ్రామాల సమగ్ర అభివృద్దే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలని మరిపడిగా, నూనెగూడెం, బండకొత్తపల్లి, వస్తాకొండూరు, పెద్దపాడిశాల, తుర్కలశాపురం, వంగాల, అంబాల, గుండాల, బ్రాహ్మణపల్లి, సుద్దాల గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్, జడ్పీటీసీ కొలుకొండ లక్ష్మి రాములు, జిల్లా కోఆప్షన్ మెంబర్ మహమ్మద్ ఖలీల్, వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి, మోత్కూర్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరి, మాజీ ఎంపీపీ సంగి వేణుగోపాల్, మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి, ఆల్డా డైరెక్టర్, ఇమ్మడి దశరథ, సర్పంచులు దార సైదులు, గోపాల్ దాస్, బిక్షమమ్మ వెంకన్న, తునం రమేష్, జక్కుల బిక్షమయ్య, పిట్టల హేమలత, యాస బాషి రెడ్డి, పాల అబ్బులు, బండారి సంధ్య, గూడ ఉపేంద్ర, ఎంపీటీసీలు కొర్ర నరేష్, పొన్నగని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల రాజ్యాధికారమే బిఎస్‌పి లక్ష్యం : డా॥ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్



చౌటుప్పల్, అక్టోబర్ 5 పభాతవార్త

రానున్న ఎన్నికల్లో బహుజనుల రాజ్యాధికారామే లక్ష్యంగా ముందుకు సాగాలని బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ అన్నారు. గురువారం చౌటుప్పల్‌లో వివిధ పార్టీలకు చెందిన వంద మంది కార్యకర్తలు ఆర్ఎస్‌పి సమక్షంలో బిఎస్‌పిలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలను వేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికలను ప్రజాస్వామ్య పద్దతిలో నిర్వహించలా న్నారు. మద్యం, డబ్బుల పంపిణీని కట్టడి చేయలేకపోయిందని ఇటీవల మునుగోడు ఉప ఎన్నికల్లో రుజువు అయ్యిందన్నారు. సోలివురం గ్రామంలోని బ్రిడ్జి వేస్తామని చెప్పి నేటి వరకు వేయలేదన్నారు. మర్రిగూడ మండలంలో 30 పడకల ఆస్పత్రిని ఏర్పాటు చేస్తామని నేటికీ ఏర్పాటు చేయలేదన్నారు. ప్రజలకు ఎన్నికల సమయంలో హామీలు ఇస్తూ మోసగిస్తున్నారని, బహుజనుల రాజ్యాధికారంతోనే పేద ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. మునుగోడు బిఎస్‌పి ఇంచార్జీ అందోజు శంకరాచారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు పూదరి సైదులు, నియోజకవర్గ ఇంచార్జీ ఏర్పుల అర్జున్, చేరికల కమిటీ కన్వీనర్ పల్లె లింగస్వామి, కత్తుల పద్మ, మన్ను నర్సింహా, కత్తుల నర్సింహా, కత్తుల పరమేష్, వెంకటేశం, ప్రమీల, సుభాష్ చంద్రబోస్, ప్రభుదాస్, శివాజీ, రమేస్ తదితరులున్నారు.



# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే అధికారం : బీర్ల ఐలయ్య



మోటకొండూర్, ప్రభాతవార్త : రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బీర్ల ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యేల్లంల సంజీవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం వాటర్ క్యాన్‌లను పంపిణీ చేశారు. ఈస ందర్భంగా వారు మాట్లాడుతూ .. పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే సబ్బండ వర్గాల ప్రజలకు సమస్యలు తీరుతాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.500లకే గ్యాస్, అందరికి ఇందిరమ్మ ఇండ్లు, కుటుంబంలో ఇద్దరికి రూ.4వేలు, కాంగ్రెస్ పార్టీ అందిస్తుందని రైతులకు రూ.2లక్షలు వరకు రుణమాఫీ చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల సంక్షేమం కోసం పాటుపడుతుందని అన్నారు. అంతకుముందు ఊరేగింపుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు అనంతుల నవీన్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బుగ్గ శ్రీనివాస్, పచ్చిమట్ల మదర్‌గౌడ్, నిమ్మని సుబ్రహ్మణం, గంధమల్ల జహంగీర్, చీరశ్రీశైలం, రేగు శ్రీనివాస్, రేగు సిద్దయ్య, భాస్కరుని రఘునాధరాజు, వంగపల్లి మహేందర్, వంగపల్లి శ్రీనివాస్, తండ రంగ్య, బోయిన రూప్సీ, గద్దం వెంకటేష్, గౌతమ్‌రాజు ,శీల బాలకృష్ణ, జంపాల నాగచందర్, రేగు రమేష్, కటికే లక్ష్మయ్య, వివిధ గ్రామాల శాఖ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శం: ఎమ్మెల్యే భగత్

హాలియా, ప్రభాతవార్త, అక్టోబర్ 5 ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలు దేశానికే ఆదర్శమని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. గురువారం హాలియాలోని మార్కెట్ యార్డులో సాగర్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 242 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ చెక్కులకు అందజేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈపథకం పేద ప్రజలకు ఎంతో అండగా నిలుస్తుందన్నారు. అదే విధంగా ధరఖాస్తులు చేసుకునేటప్పుడు ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నాం అదే విధంగా ధరఖాస్తులు చేసుకునేటప్పుడు ఏమైన ఇబ్బందులు ఉన్నాయా అని లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ చైర్మన్లు జవ్వాజి వెంకటేశ్వర్లు, మర్ల చంద్రారెడ్డి, కర్ణ బ్రహ్మారెడ్డి, అడెపు రామలింగయ్య, గజ్జల శ్రీనివాస్‌రెడ్డి, పిడిగం నాగయ్య, ఎన్నమల్ల సత్యం, పోతుగంటి తిరుమలేష్, పొదిల శ్రీనివాస్, సురభి రాంబాబు, హరికృష్ణ, పోషం శ్రీనివాస్‌గౌడ్, వివిధ గ్రామాల



సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి - ఎమ్మెల్యే శానంపూడి





గరిడేపల్లి, అక్టోబర్ 5 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర విద్యార్థుల భవిష్యత్తుకోసం పెద్ద ఎత్తున గురుకులాలు, కళాశాలలను నెలకొల్పి విద్యాభివృద్ధికోసం కెసిఆర్ ప్రభుత్వం చిత్తశుద్దితో కృషి చేస్తుందని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి తెలిపారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలో కోటి 38లక్షలతో నిర్మించిన కస్తూర్బా కళాశాల నూతన భవనాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు అట్టడుగు వర్గాల విద్యార్థులు సైతం నాణ్యమైన విద్యను పొందేందుకు రాష్ట్ర వ్యాప్తంగా గురుకుల పాఠశాలలను నెలకొల్పిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. ఈపాఠశాలలతో పాటు కళాశాలలు కూడా ఏర్పాటు చేసి ఇంటర్ వరకు గురుకులాల్లో విద్యను అందించే దిశగా ప్రభుత్వం ముందుకెళ్తుందన్నారు. ప్రస్తుతం గురుకుల పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులందరు భవిష్యత్తులో మంచి పౌరులుగా తీర్చిదిద్దబడుతారని తెలిపారు. బాలికల కోసం కస్తూర్బా పాఠశాలలు ఏర్పాటు చేసి వారికి మెరుగైన విద్యనందించడంతో పాటు హాస్టల్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. కేవలం పాఠశాల విద్యకే పరిమితం కాకుండా ఇంటర్ విద్యను కూడా అందించేందుకు కస్తూర్బా కళాశాలలను ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రభుత్వం విద్యకోసం అందిస్తున్న అవకాశాలను విద్యార్థులందరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌ డ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకటరెడ్డి, మాజీ జడ్పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్,జడ్పిటిసి పోరెడ్డి శైలజరవీందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి గుత్తికొండ వెంకటరమణారెడ్డి, సర్పంచు త్రిపురం సీతారాంరెడ్డి, ఎంపిటిసి కడియం స్వప్నవెంకటరెడ్డి, ఎంపిడిఓ వనజ, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు కృష్ణానాయక్, మండల విద్యాధికారి చత్రునాయక్, కస్తూర్బా కళాశాల ప్రత్యేక అధికారి ఎల్లావుల శైలజతో పాటు కస్తూర్బా పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగం కావద్దు...సంక్షేమం మరవద్దు : నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య







***చిట్యాలరూరల్, అక్టోబర్ 5, ప్రభాతవార్త***

ఎన్నికల సమయంలో ప్రతిపక్ష పార్టీలు చెప్పే మాటలను నమ్మి ఆగం కావద్దు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాన్ని మరువద్దు అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రజలకు సూచించారు. గురువారం చిట్యాల మండలంలోని వనిపాకల, తాళ్లవెల్లంల, చిన్నకాపర్తి, పేరేపల్లి,గుండ్రాంపల్లి గ్రామాలలో పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపలు, ప్రారంభోత్సవాలు చేశారు.వనిపాకలో సిసి రోడ్డు, బీసీ కమ్యూనిటీ భవనం, తాళ్లవెల్లంల నుండి ఊకొండి వరకు రూ. 2.30కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులు, సీసీరోడ్లు, ఆరోగ్య ఉపకేంద్రం భవనం, పేరేపల్లిలో సీసీరోడ్లు, చిన్నకాపర్తిలో ఆరోగ్య ఉపకేంద్రం భవనం, సీసీరోడ్లు, గుండ్రాంపల్లి గ్రామంలో ఆరోగ్య ఉపకేంద్రం భవనం, సీసీరోడ్లు, పాలకేంద్రం ప్రహరీ గోడ, ట్రాక్టర్స్ యూనియన్ అసోసియేషన్ భవన నిర్మాణ పనులకు భూమి పూజలు చేశారు. నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘం భవనాన్ని ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలతో పాటు క్రీడాకారులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడితే రాష్ట్రంలో విద్యుత్ తీగల మీద బట్టలారేసుకునేందుకు పనికి వస్తాయని గత పాలకులు, నాయకులు చెప్పిన మాటలను పటాపంచలు చేస్తూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అన్ని రంగాలకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ను అందిస్తున్నారని తెలిపారు. ఒకనాడు దండుగ అన్న వ్యవసాయం తెలంగాణలో నేడు పండుగ అయిందని, వ్యవసాయరంగాన్ని నమ్ముకుంటే జీవితానికి ఢోకా లేదనే విశ్వాసం తెలంగాణ రైతుల జీవితాల్లో తొణికి సలాడుతోందన్నారు. పేదల అభ్యున్నతి కోసం కల్యాణలక్ష్మి, షాదీముబారక్, ఆసరా పింఛన్లు, రైతాంగం మేలు కోసం రైతుబంధు, రైతుబీమా లాంటి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. దళిత బంధు గృహలక్ష్మి పథకాలు నిరంతరం కొనసాగుతాయని ఎవరు ఆందోళన చెందాల్సిన పనిలేదన్నారు. విడతల వారీగా పథకాలన్నీ అర్హులకు అందిస్తామని చెప్పారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం చేస్తుందని పేర్కొన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి కొనసాగాలంటే మరోసారి బిఆర్ఎస్ పార్టీకి మద్దతిచ్చి ఆశీర్వదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్, జెడ్పిటిసి సుంకరి ధనమ్మయాదగిరి గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, సర్పంచులు రత్నం పుష్పమ్మ నర్సింహ, బోయపల్లి వాణిశ్రీనివాస్ గౌడ్, మేడి లింగమ్మ నర్సింహ, కక్కిరేణి బొందయ్య, ఈసం బాబు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ మోసీన్, ఎంపీటీసీ సభ్యులు దుబ్బ పద్మకుమారస్వామి, ఉప్పరబోయిన అంజమ్మస్వామి, సింగిల్విండో చైర్మన్ రుద్రారపు భిక్షం, ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్, సతీష్, ఆనగంటి కిరణ్, బాతరాజు రవీందర్, ఎంపీడీవో లాజర్, వైద్యాధికారి ఉబ్బు నర్సింహ, పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, వైష్ణవి, బిఆర్ఎస్ మండల కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి, గ్రామశాఖ అధ్యక్షులు మారగోని శివశంకర్ గౌడ్, పెరిక సైదులు, అంతటి శివకుమార్, మండల మహిళా అధ్యక్షురాలు చెరుకుపల్లి శశిరేఖమహేష్, యువజన అధ్యక్షుడు తుమ్మల నాగరాజు రెడ్డి, కార్మికశాఖ మండల అధ్యక్షుడు కొలను సతీష్‌గౌడ్, దేవాలయ చైర్మన్ చెరుకు మధుసూధన్ గౌడ్, నాయకులు రాచకొండ కిష్టయ్య, జనగాం నర్సింహాగౌడ్, కర్నాటి ఉప్పలవెంకట్ రెడ్డి, వలిగొండ రామచంద్రం, చిన్నవెంకట్ రెడ్డి, మేడి ఉపేందర్, కొయగూర నర్సింహ, బొడిగె బాలరాజు, మాలిగె వాణిలింగస్వామి, బుస్సు లింగస్వామి, నర్సింహ, మహ్మద్ వాజీద్,చెరుకుపల్లి సాయిలు గాలిబ్, బొడిగె సాయికుమార్, బొడిగె ప్రభాకర్, నమ్ముల అనిల్, అన్నెబోయిన రమేష్, అన్నెబోయిన వెంకటేష్, బడే రవి, హెచ్చు స్వామి, పొలిమెర నవీన్, రామకృష్ణ, ఇద్దయ్య, నకిరేకంటి శివ, పంతంగి మధనాచారి, యాకారి నరేందర్ పాల్గొన్నారు.

# లతీప్ సాహెబ్ గుట్టపై రోడ్డు వేసే బాధ్యత నాదే

**2వేలమంది సీటింగ్ కెపాసిట్తో కొత్త షాదీఖానా నిర్మాణం**

**లతీఫుల్లా ఖాద్రి ఉర్సుఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి**

**ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి**



***నల్లగొండటౌన్ అక్టోబరు 5 ప్రభాతవార్త***

లతీఫ్‌సాహెబ్ గుట్టపైకి రోడ్డువేసే బాధ్యత నాదేనని గత పాలకుల నిర్లక్ష్యంతో ఎక్కువ నిధులు వెచ్చించాల్సి వస్తుందని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు.సయ్యదా లతీఫుల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవ కమిటీ సమావేశాన్ని గురువారం గుట్ట మెట్ల వద్ద నిర్వహించిన ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మతాలకతీతంగా జరుగుతున్న హజ్రత్ సయ్యదా లతీఫుల్లా ఖాద్రి ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని భక్తు లకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఉర్సుకు హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగక కుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. తక్షణమే గుట్టపైకి ఉన్న మెట్లకు మరమత్తులు చేపట్టాలని సూచించారు.వరుసగా రెండేళ్లు కరోనా మహమ్మారి వల్ల చాలా పనులు పెండింగ్లో ఉండిపోయాయని కరోనా ముగిసిన అనంతరం అత్యవసరంగా చేయాల్సిన పనులపై దృష్టి సారించి వాటిని పూర్తి చేయిస్తున్నామన్నారు. గతంలో రూ. కోట్లు ఖర్చు చేస్తే గుట్టపైకి రోడ్డు పూర్తయేదని కానీ అప్పట్లో పాలకుల నిర్లక్ష్యం వల్లన ప్రస్తుతం రోడ్డు నిర్మించడానికి రూ.45 కోట్లు ఖర్చు అవు తుందన్నారు. ఎక్కువ ఖర్చు అవుతున్నందున పనుల్లో కొంత ఆలస్యం జరుగుతుందని దీనిని అర్థం చేసుకోవాలని కోరారు. ప్రస్తుతం నిర్మించిన షాదీఖానా ఎవరికి ఉపయోగపడడం లేదని దాని స్థానంలో 2వేల మంది సీటింగ్ కెపాసిట్తో కొత్త షాదీఖానా నిర్మించాలనేది తన ఆలోచనని దీన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లానని తెలిపారు.మైనార్టీల కోసం ప్రత్యేకంగా హౌజింగ్ బోర్డు కాలనీ నిర్మిం చాలనేది తన ఆలోచనని మత పెద్దలందరూ కలిసి వస్తే దాన్ని సహకారం చేసి చూపిస్తానని ప్రకటించారు.సమావేశంలో మునిసిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, కమిషనర్ కెవి. రమణాచారి, స్థానిక కౌన్సిలర్ మారగోని నవీన్ గౌడ్, సయ్యద్రషీద్ ఖాద్రి. సయ్యద్ జమాల్ ఖాద్రి . సయ్యద్ సమీఖాద్రి, సయ్యద్ సల్మాన్ ఖాద్రి, సయ్యద్ జాఫర్, ఖాజాహషం, చాంద్బాన్, ఎంఐఎం జిల్లా అధ్యక్షుడు మహ్మద్ రజీయొద్దీన్, మాజీ కౌన్సిలర్ అహ్మద్ కలీం, బాబా జియాఉద్దీన్, సయ్యద్ ఎజాజ్, సయ్యదోషం తదితరులపాల్గొన్నారు.

# గ్రామీణ రోడ్లకు మహర్దశ : ఎమ్మెల్యే చిరుమర్తి

***కట్టంగూర్, అక్టోబర్ 5 ప్రభాతవార్త***



తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక గ్రామీణ రోడ్లకు మహర్ధశ చేకూరిందని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఎరసానిగూడెం, పరడ, కురుమర్తిలలో కోట్లాది రూపాయలతో నిర్మించనున్న బిటి రోడ్లు, సిసి రోడ్లకు ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్యఅతిథిగా విచ్చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి తొలుత యరసాని గూడెంలో రూ.90లక్షలతో చేపట్టనున్న బీటీ రోడ్ నిర్మాణ పనులకు, రూ. 20 లక్షలతో చేపట్టనున్న పలు సీసీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పరడ గ్రామంలో రూ. 3.5కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తర్వాత మండలంలోని కురుమర్తిలో రూ.4.5కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్ నిర్మాణ పనులకు, గ్రామంలోని మార్కెట్ లో రూ.68 లక్షల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి జెల్లా ముత్తిలింగయ్య, జడ్పీటిసి తరాల బలరామ్, పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, మండలపార్టీ అధ్యక్ష,కార్యదర్శులు ఊట్కూరి ఏడుకొండలు, వడ్డె సైదిరెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు గుర్రం సైదులు, ఆయా గ్రామాల సర్పంచులు సిలిగిరెడ్డి వినోదశేఖర్‌రెడ్డి, పుట్ట సృజనావెంకట్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం గౌరవాధ్యక్షులు ఎడ్ల పురుషోత్తంరెడ్డి, బీరెల్లి రాజ్యలక్ష్మిప్రసాద్, బీరెల్లి ప్రసాద్, శ్రీరామోజు సత్యనారాయణచారి, బీరెల్లి ప్రసాద్, మంగదుడ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్‌వైర్లను తొలగించాలని ఎమ్మెల్యేకు వినతి

***డిండి, అక్టోబర్ 5 ప్రభాతవార్త***

ఇండ్ల పైన ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లను తొలగించాలని కోరుతూ గురువారం మండలంలోని తవక్లాపూర్‌కు చెందిన గ్రామస్తులు దేవరకొండ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని నివాస గృహలపై నుండి ఉన్న 11 కెవి విద్యుత్ వైర్లు ఇంటిపైకి ఎక్కితే తాకి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని, ప్రజలు బిక్కు బిక్కు మంటు జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాలు వచ్చినప్పుడు గోడలు కూడా షాక్ వస్తూన్నాయని, తక్షణమే 11కెవి విద్యుత్ వైర్లను తొలగించాలని వారు ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఎఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎనమల్ల నవీన్, గ్రామస్తులు ఉన్నారు.



## ప్రభుత్వ బడుల్లో కార్పొరేట్‌స్థాయిలో విద్యనందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

### ముగిసిన జిల్లాస్థాయి స్పోర్ట్స్‌మీట్

*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త*



క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలం శ్రీనివాస్‌నగర్‌లో మహాత్మాజ్యోతిబాపూలే వెనుకబడిన గురుకుల పాఠశాలల జిల్లా స్పోర్ట్స్ మీట్ ముగింపు ఉత్సవానికి ముఖ్యఅతిధిగా ఆయన హాజరై మాట్లాడుతూ విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని, కార్పోరేట్‌స్థాయి విద్యనందించే లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలను, గురుకులాలను బలోపేతం చేసిన ఘనత బిఆర్‌ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నిర్లక్ష్యానికి గురైన రెసిడెన్షియల్ పాఠశాలలను ప్రత్యేక శ్రద్ధతో అత్యధిక నిధులు కేటాయించిది తమ ప్రభుత్వమేనని, గతంలో రాష్ట్ర వ్యాప్తంగా 228 గురుకుల పాఠశాలలు ఉండగా వాటిని 1001కి పెంచి పేద విద్యార్థులకు విద్యను దగ్గర చేసిన ఘనత సిఎం కెసిఆర్‌దేనన్నారు. గురుకులాల్లో అన్ని హంగులతో పాటు, మెరుగైన టీచింగ్, నాన్‌టీచింగ్ సిబ్బందిని చేయడం జరిగిందని, వారు కూడా విద్యార్థులకు విద్య, క్రీడలు, అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ ఉపయోగించే విద్యార్థులకు గొప్పగా బోధిస్తున్నారని వారిని అభినందిస్తున్నామన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు అవసరమన్నారు. అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినిలకు బహుమతులు అందజేశారు. ఐదు రోజులపాటు జరిగిన జిల్లాస్థాయి స్పోర్ట్స్ మీట్‌ను పకడ్బందీగా ఏర్పాట్లతో నిర్వహించిన ప్రిన్సిపల్ నర్సింహారెడ్డిని, ఆర్‌సిఒ శాకినాను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి, జిల్లా రైతుబంధుసమితి అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, ఎంఇఒ బాలాజీనాయక్, తహశీల్దార్ హరిబాబు, బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు మట్టపల్లి సైదులుయాదవ్, సర్పంచ్ అంజమ్మ, ఎంపిటిసి సుజాతబాలునాయక్, ఫిజికల్ డైరెక్టర్ ఇందిరారెడ్డి, పిఇటి శాంతి, ఉపాధ్యాయురాలు ఎస్.సరళ, నాగలక్ష్మి పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారులు స్పోర్ట్స్ కిట్లను సద్వినియోగం చేసుకోవాలి

*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకం చేపడుతున్న పలు సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశమందిరంలో స్పోర్ట్స్ కిట్లను ఎంపిపి నూకల సరళహన్మంతరెడ్డి, రైతుబంధు జిల్లా అధ్యక్షుడు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మిర్యాలగూడ ఎంపిడిఒ గార్లపాటి జ్యోతిలక్ష్మి,పిఎసిఎస్ చైర్మన్ వెలిశెట్టి రామకృష్ణలతో కలిసి సర్పంచులకు వాలీబాల్, క్రికెట్, డంబెల్స్, టీషర్ట్స్ కిట్లను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచులఫోరం అధ్యక్షులు బోగవెల్లి వెంకటరమణచౌదరి(బాబి), చౌగాని బిక్షంగౌడ్, వలసాని పద్మఅర్జున్‌యాదవ్, నూక వంగ విక్టోరియాశ్రీనివాస్, వీరారెడ్డి,ఎంపిటిసిలు సుజాతబాలునాయక్,తలకొప్పుల సైదులు, ఎంపిఒ వీరారెడ్డి, కార్యాలయ పర్యవేక్షకులు పి.కరుణాకర్‌రావు, పంచాయతీ కార్యదర్శులు మాధవరెడ్డి, రామయ్య, చందర్‌నాయక్, గిరి, రవీందర్‌రెడ్డి, పుల్లారెడ్డి, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణను అతిక్రమించి వ్యవహరిస్తే కఠిన చర్యలు

*మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 5 ప్రభాతవార్త*



ఇటీవల తాను ఏర్పాటు చేసిన నూతన కమిటీలకు పిసిసి ఆమోదముద్ర వేసిందని, ఈ కమిటీలు అమల్లో ఉంటాయని డిసిసి అధ్యక్షుడు శంకర్‌నాయక్ అన్నారు. లోకల్ కమిటీల నియామకం చేసే అథరైజేషన్ పిసిసి తనకు ఇచ్చిందని లేఖ చూపారు. ఈ కమిటీలపై కొందరు పనిగట్టుకొని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఇప్పటికే వారే అధ్యక్షులు అంటూ ప్రకటనలు చేస్తున్నారన్నారు. క్రమశిక్షణను అతిక్రమించి ఎవరైనా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికైనా తప్పుడు ఆరోపణలతో పార్టీకి నష్టం కలిగే విధంగా ప్రవర్తించడం మానుకోవాలని హితవు పలికారు. అధిష్టానం టికెట్ ఎవరికి ఇచ్చినా అందరూ ఐకమత్యంతో పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు కృష్ణయ్య, సీనియర్ నాయకులు పగిడి రామలింగయ్యయాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాధవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు, ఎంఎ సలీం, బసవయ్య, కాంతారెడ్డి, వెంకన్నయాదవ్, బారి పాండుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన చైర్మన్ భార్గవ్

*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం పట్టణంలోని 45వ వార్డులో మిర్యాలగూడ మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా భార్గవ్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ చీరలు ఇస్తున్నారని, అందులో భాగంగా ఈ ఏడాది పట్టణంలో మొత్తం 35514 చీరలు మహిళలకు అందజేయడం జరుగుతుందన్నారు. పట్టణంలోని 48 వార్డుల్లో ఈ చీరలు పంపిణీ కార్యక్రమం పూర్తి అయ్యే వరకు ప్రతి రోజు చీరలు అందజేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఎం.పూర్ణచందర్, మెప్మా టిఎంసి బక్కయ్య, సిసి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో తీవ్ర అన్యాయం

*మిర్యాలగూడ రూరల్, అక్టోబర్ 5 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు నిన్న విడుదల చేసిన కానిస్టేబుల్ నియామక ఫలితాల్లో బిసి, ఎస్‌సి, ఎస్‌టి అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరిగిందని బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్యయాదవ్ అన్నారు. గురువారం స్థానికంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పోలీస్ కానిస్టేబుల్ నియామకాల్లో 115 మార్కులు వచ్చినటువంటి బిసి అభ్యర్థికి కానిస్టేబుల్ ఉద్యోగం రాకపోగా సుమారు 100 మార్కులు వచ్చిన ఒసి అభ్యర్థికి కానిస్టేబుల్ ఉద్యోగం రావడం ఎంత వరకు న్యాయమన్నారు. రాబోయే 2024 ఎన్నికల్లో బడుగు బలహీనవర్గాలు ఐక్యతతో రాష్ట్రంలో టిఆర్‌ఎస్ పార్టీని, కేంద్రంలో భారతీయ జనతా పార్టీని రాజకీయంగా దెబ్బతీయాలన్నారు. ఆయన వెంట బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు వెంకటేష్‌గౌడ్, కంచుగంట్ల లింగయ్యయాదవ్, మాజీ ఎంపిపి షేక్ జిందా, వేముల రాములు, గోపి, జనార్థన్, శ్రీరాములున్నారు.




## సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికైన వరలక్ష్మి

*నిడమనూరు, అక్టోబర్ 5 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు బుధవారం విడుదల చేసిన కానిస్టేబుల్ పరీక్షా ఫలితాల్లో మండల పరిధిలోని బాలాపురం గ్రామానికి చెందిన బొమ్ము వరలక్ష్మి సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. పేద కుటుంబానికి చెందిన వరలక్ష్మి కష్టపడి చదివి ఉద్యోగానికి ఎంపిక కావడం పట్ల కుటుంబ సభ్యులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ వరలక్ష్మిని అభినందిస్తున్నారు. వరలక్ష్మి సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికై గ్రామంలోని ఇతర అమ్మాయిలకు ఆదర్శంగా నిలిచారని పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బాపూజీనగర్‌లో బతుకమ్మ చీరల పంపిణీ

*మిర్యాలగూడ క్రైం, అక్టోబర్ 5 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణం బాపూజీనగర్‌లో గురువారం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మిర్యాలగూడ మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రాకోటేశ్వర్‌రావు(విష్ణు) ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నుంచి ముఖ్యమంత్రి కెసిఆర్ ఆడపడుచులకు క్రమం తప్పకుండా ప్రతి ఏడాది ఈ చీరు కానుక మహిళలందరికి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యే భాస్కర్‌రావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అంజన్‌రాజు, బిఆర్‌ఎస్ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, మోహన్‌రావు, చందన్‌సింగ్, రామారావు, మీనారెడ్డి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## లారీ ఢీకొని యువకుడు మృతి

*మిర్యాలగూడ క్రైం,అక్టోబర్ 5 ప్రభాతవార్త*



లారీ ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన దామరచర్ల మండలం యాదాద్రిపవర్ ప్రాజెక్ట్ వద్ద గురువారం చోటు చేసుకుంది. దామరచర్ల మండలకేంద్రానికి చెందిన నర్సిరెడ్డి(27) వీర్లపాలెం వద్ద నూతనంగా నిర్మిస్తున్న వైటిపిఎస్‌లో విధులు నిర్వహిస్తున్నాడు. విధుల్లో భాగంగా బిషిఫ్ట్ నిర్వహించేందుకు మధ్యాహ్నం ప్లాంట్ వైపు తన ద్విచక్రవాహనంపై వెళ్తుండగా అతివేగంగా అజాగ్రత్తగా వచ్చిన లారీ వెనుక నుండి బలంగా ఢీకొట్టడంతో అదే వేగంతో అతనిపై దూసుకుపోవడంతో తల చిత్రమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రవికుమార్ తెలిపారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

*త్రిపురారం,5అక్టోబర్,ప్రభాతవార్త:*

మండలంలోని వస్రాం తండాకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయులు ధనావత్ దుర్గారావు మరణించగా, గురువారం ఆయన మృతదేహాన్ని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు కుందూరు జయవీర్‌రెడ్డి సందర్శించి మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. వెంట జెడ్పీటిసి ధనావత్ భారతి ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ధనావత్ బాస్కర్‌నాయక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి , జానయ్య ,వెంకటిరెడ్డి ,వెంకట్రామ్ నాయక్, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూడాలి

ప్రభాతవార్త సూర్యాపేట

స్థానిక జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆరవ స్థాయి సంఘం సమావేశం గురువారం నిర్వహించారు. నడిగూడెం జడ్పిటిసి, సాంఘిక సంక్షేమ స్థాయి సంఘం చైర్పర్సన్ బాణాల కవిత నాగరాజు మాట్లాడుతూ సంక్షేమ హాస్టళ్లు, ఆశ్రమ పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలను పర్యవేక్షించి పరిసరాలను శుభ్రంగా ఉంచేలా చూడాలన్నారు. మలేరియా, టైఫాయిడ్ సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నందున విద్యార్థులు వ్యాధుల బారిన పడకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. దళితబంధు పథకంలో అర్హులైన దళితులను ఎంపిక చేయాలని సూచించారు. పార్లమెంట్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదానికై, దళిత బంధు పథకం ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు




చేస్తున్న ముఖ్యమంత్రి కెసిఆర్కు జిల్లా మంత్రి జగదీష్రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో జడ్పిటిసి బిక్షం, సిఈఓ సురేష్, ఆరవ స్థాయి సంఘం జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## మండలంలో 13 మందికి కొలువు

మోతె, అక్టోబర్ 5, ప్రభాతవార్త:

పోలీస్ పరీక్ష ఫలితాలలో మండలంలో 13 మంది కొలువు సాధించారు. మోతెలో ఐదుగురు, సిరికొండలో నలుగురు, కరక్కాయలగూడెం, మామిళ్లగూడెం, రావిపహాడ్, హుస్సేనాబాద్ గ్రామాల్లో ఒకరు కొలువు సాధించారు. కొలువు సాధించిన కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. వీరిని పలువురు అభినందించారు.

## వివాహిత అదృశ్యం కేసు నమోదు

త్రిపురారం,5అక్టోబర్,ప్రభాతవార్త:



వివాహిత అదృశ్యమైన ఘటన గురువారం మండల కేంద్రంలో వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన హాబీబ్ పాషా భార్య మల్లికాబీ(29) బుధవారం మధ్యాహ్నం ఆమె భర్త ఇంట్లో నిద్రించిన అనంతరం లేచి తన భార్యకోసం చూడా ఇంట్లో కనిపించలేదని ,ఆమె తాను చనిపోతున్నట్లు రాసిన సూసైడ్ నోట్ దొరికిందని తెలిపినట్లు, అదృశ్యమైన మహిళకు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నట్లు తెలిపారు. మహిళ భర్త హాబీబ్ పాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె.వీరశేఖర్ తెలిపారు. మహిళ ఆచూకి తెలిసినవారు 8712670196కు సమాచారం అందించాలన్నారు.

# ఎనిమిదవ రోజుకు చేరిన మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె

పెన్పహాడ్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:

మధ్యాహ్న భోజన కార్మికులు తమ పెండింగ్ బిల్లును అందించాలని మండల కేంద్రంలో నిర్వహిస్తున్న నిరవధిక సమ్మె గురువారం ఎనిమిదో రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షురాలు షేక్ అమ్మాని మాట్లాడుతూ ప్రభుత్వం తమకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని గుర్తింపు కార్డులను అందించి విద్యార్థుల మెను నిత్యవసర సరుకుల ధరల ప్రకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు నీలకంఠం సరస్వతి, శ్రావణి, మానస, దనలక్ష్మి, లీలమ్మ, వెంకటమ్మ, సీతమ్మ, స్వాతి, భద్రమ్మ పాల్గొన్నారు.




## కనకదుర్గ ఆలయ కమిటీ చైర్మన్గా కోటిరెడ్డి

పెన్పహాడ్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:

మండల పరిధిలోని లింగాల గ్రామంలో శ్రీ కనకదుర్గ ఆలయ కమిటీ చైర్మన్గా కేసిరెడ్డి కోటిరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా గురువారం సర్పంచ్ మామిడి వెంకన్న, పురోహితులు ఇరువంటి సత్యనారాయణ శర్మ ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గ ఆలయంలో కమిటీ సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన కోటిరెడ్డికి పలువురు అభినందనలు తెలిపారు. నూతన కమిటీ అధ్యక్షులుగా కేసిరెడ్డికోటిరెడ్డి, ఉపాధ్యక్షులుగా నల్లపు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా మామిడి అరవింద్, సహాయ కార్యదర్శిగా రణపంగ దుర్గయ్య, కోశాధికారిగా ఏసురాజు దుర్గయ్య, గౌరవ సలహాదారులుగా మామిడి శ్రీనివాస్, దాచేపల్లి భరత్ కమిటీ సభ్యులుగా మామిడి చంద్రం, గార్లపాటి వెంకటరెడ్డి, కొన్నే ఆంజనేయులు, పాల్వాయి ప్రభాకర్, లోడంగి వెంకటేశ్వర్లు, బట్టిపల్లి సైదులు, మదరబోయిన వినోద్, నూకల వెంకటేశ్వర్లు, కైరోజు



ఆంజనేయులు, దూదిపాల కోటయ్య, సలిగంటి అంజయ్య, రణపంగ వెంకన్నలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో శివాలయం కమిటీ చైర్మన్ దాచేపల్లి సుదాకర్, గ్రామపెద్దలు, నల్లపు శ్రీనివాస్, గార్లపాటి మల్లారెడ్డి, జగన్రెడ్డి, సుధాకర్రెడ్డి, రంగారెడ్డి, లక్ష్మీ నర్సయ్య, కొనె వెంకన్న, గుండు మణిదీప్, సుంకరి నరేష్, దాచేపల్లి జనార్దన్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే బహిరంగ క్షమాపణ చెప్పాలి

నాంపల్లి,5అక్టోబర్,ప్రభాతవార్త:



పాత తాలూకా కేంద్రమైన నాంపల్లిని రెవెన్యూడివిజన్గా చేయాలని డిమాండ్ చేస్తూ రిలే దీక్షలు చేస్తున్న సాధన సమితి సభ్యులపై డబ్బులు తీసుకుని దీక్షలు చేస్తున్నారని ఆరోపణలు చేసిన ఎమ్మెల్యే తక్షణమే క్షమాపణ చెప్పాలని అఖిలపక్ష నాయకులు, రెవెన్యూ డివిజన్ సాధన సమితి సభ్యులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూర్తిగా వెనుకబడిన నాంపల్లిని పట్టించుకోవడంలో అధికార ప్రజాప్రతినిధులు నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. మండలంలో విద్యా, వైద్య, రవాణా సౌకర్యాలపై దృష్టి పెట్టడంలేదని అన్నారు. అభివృద్ధి చేసేవరకు పోరాటం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నేతలు పూల వెంకటయ్య, కోరె సాయిరాం, మొగుదాల పార్వతమ్మ ,ఊరుపక్క వెంకటయ్య, గాదెపాక వేలాద్రి, ఎండి ఖాదర్పాష , గిరిస్వామి, నాంపల్లి సంజీవ, పృథ్వి, తదితరులు పాల్గొన్నారు

# బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

నాంపల్లి,5అక్టోబర్,ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్రెడ్డి అన్నారు. గురువారం నాంపల్లి మండలంలోని పలుగ్రామాలలో బిటిరోడ్లు, గ్రామ పంచాయతీ భవన నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే విదంగా ముందుకు పోదాంఅని అన్నారు. మండలంలోని గట్లమల్లేపల్లి నుండి తుమ్మలపల్లి వరకు 2కోట్ల 34లక్షల రూపాయలవ్యయంతో 2.6కిలోమీటర్లు,1కోటి 80లక్షలతో కేతేపల్లి నుండి తిరుమలగిరివరకు 1.8 కి.మీ,1కోటి 35లక్షలతో పిడుబ్బా కొండమల్లేపల్లి రోడ్డు 1.50కిలోమీటర్లు,చల్లవానికుంట-కలమందబావి వరకు కోటి 40లక్షలతో బిటి రోడ్డు నిర్మాణ పనులకు , అదేవిదంగా 20లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సుంకిశాల గ్రామ పంచాయతీ భవనం పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాలలో బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.

నాంపల్లి బస్టాండ్ స్థల పరిశీలన:

మండల కేంద్రంలోని బస్టాండ్ నిర్మాణం కొరకు 50లక్షల రూపాయల నిధులు మంజూరు అయ్యాయని వెంటనే పనులు ప్రారంభించాలని



అధికారులకు సూచించారు. నిర్మాణం కొరకు అనువైన స్థలంను ఎమ్మెల్యే పరిశీలించారు. డబల్రోడ్డు సమీపంలో బస్సులు సులువుగా తిరిగే మార్గంగా నిర్మాణం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఏదుదొడ్ల శ్వేత రవీందర్రెడినడ, సర్పంచులు నాగులవంచ శ్రీలత , కోరె హేమలత యాదయ్య, బాసిపాక రాములు, రాజమల్లు, రాపోతు దేవేంద్ర, మండల పార్టీ అధ్యక్షుడు గుమ్మడపు నరసింహారావు, పోగుల వెంకట్రెడ్డి, నడింపల్లి యాదయ్య, కదారి శ్రీశైలం, బల్గూరి విష్ణు,సపావట్ సర్దార్, బత్తుల విజయ్, రామాంజనేయులు ,జగన్ , మల్లయ్య కార్యకర్తలు ,నాయకులు, ప్రజలు , తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకోసం సిఎం అల్పాహార పథకం

చండూరు,5అక్టోబర్,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినతరువాత కెసిఆర్ ముఖ్యమంత్రిగా .కొనసాగుతున్నారు. ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి సంక్షేమ పథకాలు తీసుకువచ్చి ప్రజల మన్ననలు పొందుతున్నారు. అభివృద్ధి సంక్షేమ పథకాలలో భాగంగా తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా బోధన అందిస్తూ ,అన్ని సౌకర్యాలు కల్పిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా సిఎం కెసిఆర్ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు సిఎం అల్పాహారం పథకం ప్రారంభించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేదవిద్యార్థులకోసం ఇప్పటికే మధ్యాహ్న భోజనం, రాగిజావ, గుడ్లు తదితర పౌష్టికాహారం అందిస్తున్నారు. వాటితో పాటు అల్పాహారం పథకం అమలు చేయనున్నారు. ఈ పథకం శుక్రవారం నుండి ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

## ఆడపడుచుల ఆనందమే ప్రభుత్వ లక్ష్యం

చందుర్తి, ప్రభాతవార్త.

తెలంగాణ రాష్ట్రంలో ఆడప డుచుల ఆనందమే ప్రభుత్వ లక్ష్యమని చందుర్తి ఎంపిపి బైరగోని లావణ్య రమేష్ అన్నారు. గురువారం చందుర్తి మండలం రామన్నపేట గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలకు అందిస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక జడ్పిటిసి నాగం కుమార్తో కలిసి పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గడిచిన ఆరు సంవత్సరాల నుంచి బతుకమ్మ చీరలను జరుగుతుందని అన్నారు. సభ్యులు తదితరులున్నారు.

# మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు

మోటకొండూర్, ప్రభాతవార్త :
మత్స్యకారుల జీవితాల్లో కేసిఆర్ వెలుగు నింపుతున్నారని ఎంపిపీ పైళ్ళ ఇందిరా సత్యనారాయణరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఊర చెరువులో 90వేల చేప పిల్లలను గురువారం వదిలారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేయడంతో పాటు వారికి గుర్తింపు కార్డులు అందజేయడం సంతోషకరమని, మత్స్యకారులకు వలలు, మోపెడ్లు, ఇతర పరికరాలను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తున్నదని అన్నారు. చెరువుల్లో చేపపిల్లలు ఉచితంగా వేయడంతో పాటు మత్స్యకారులకు ఆర్థికంగా అండగా కేసిఆర్ ప్రభుత్వం నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ డైరెక్టర్ బోయిని ఝాన్సీ, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి జవిలికపల్లి వెంకటేష్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు మల్ల గౌరయ్య, మండల మహిళా అధ్యక్షురాలు బొలగాని నాగమణి, మండల యూత్ ప్రధాన కార్యదర్శి దడిగే మధు, సోషల్



మీడియా కన్వీనర్ గంధమల్ల మధు, బుగ్గ నాగరాజు, ఫీల్డ్ మాన్ రవినాయక్, నరేష్, సయ్యద్, మత్స్యకార సంఘం సభ్యులు మారబోయిన శ్రీనివాస్, గిరిబోయిన మల్లయ్య, బోళ్ల సిద్దులు, పేరబోయిన కార్తీక్, పేరబోయిన సురేష్, గిరిబోయిన నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.




# బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్‌పర్సన్

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు ఆడపడుచులకు బతుకమ్మ పండుగ కానుకగా అందించిన చీరలను స్థానిక ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఆదేశానుసారం యాదగిరిగుట్ట పట్టణంలోని అన్ని సెంటర్లలో బతుకమ్మ చీరలను యాదాద్రి మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధాహేమేందర్‌గౌడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ మేడబోయిన కాటంరాజ్‌యాదవ్, మున్సిపల్ కమీషనర్ బాలకృష్ణ, వార్డు కౌన్సిలర్లు అరుణరాజేష్, బూడిత సురేందర్, సీసా కృష్ణవిజయలక్ష్మి, గెండ్లపల్లి వాణి భారత్, బిట్టు సరోజ హరీష్, ముఖ్బార్ల మల్లేష్, తాళ్ళపల్లి నాగరాజు, బాబ్బురి మోనికా శ్రీధర్, కో.ఆప్షన్ సభ్యులు పెరబోయిన పెంటయ్య, ఎం.డి.రిజ్వనయాకూబ్, పట్టణ



నాయకులు పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, పాపట్ల నరహరి, చిత్తర్ల బాలయ్య, పాండవుల భాస్కర్, బూడిద ఐలయ్య, మహిళా మణులు, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరల పంపిణీ

మోటకొండూర్, ప్రభాతవార్త :
మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో మహిళలకు బ తు కమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వీరస్వామి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, గ్రామపంచాయతీ కా ర్యదర్శులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# సీసీ రోడ్ల పనులు ప్రారంభం

మోత్కూరు, ప్రభాతవార్త :
తుంగతుర్తి నియోజకవర్గ శాసనసభ్యులు డా.గాధరి కిషోర్‌కుమార్ సహకారంతో మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో 6వ వార్డు ఇందిరానగర్ కాలనీలో మంజూరు అయిన సీసీ రోడ్డు పనుల శంకుస్థాపన కార్యక్రమానికి మున్సిపల్ చైర్ పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, స్థానిక వార్డు కౌన్సిలర్ వనం స్వామిలు ముఖ్యఅతిథిలుగా హాజరై కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. వీరికి యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కిమటీ సభ్యులు దాసరి తిరుమలేష్ ఆధ్వర్యంలో డప్పు చప్పులతో, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. శంకుస్థాపన చేసిన అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్, వార్డు అధ్యక్షుడు కొనతం మహేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కో.ఆర్డినేటర్ జిట్ట సాయికుమార్, బీఆర్ఎస్వీ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి దాసరి నరేష్,



సోషల్ మీడియా కో.కో ఆర్డినేటర్ దాసరి నవీన్‌కుమార్, బీఆర్ఎస్ నాయకులు కందుకూరి సురేందర్, గద్దం స్వామి, కందుకూరి యాకయ్య, కొంగరి మల్లేష్, దాసరి కనకయ్య, కొంపెల్లి నర్సింహా, గద్దం చంద్రయ్య, దాసరి నరేందర్, కందుకూరి నర్సయ్య, జిట్ట సోమయ్య, జిట్ట లక్ష్మయ్య, దాసరి నర్సింహా, జిట్ట యాదగిరి, దాసరి నరేష్, సీవీ నర్సింహా, బచ్చలకూరి సైదులు, కందుకూరి నర్సింహా, వంగల ముత్తయ్య, దాసరి యాదయ్య, దాసరి యాదగిరి, దాసరి మహేష్, బచ్చలకూరి సాగర్, దాసరి ఏలేందర్, గ్రామస్తులు గద్దం నర్సింహా, కందుకూరి భిక్షమయ్య, ఆర్పీ రేణుక, మున్సిపల్ సిబ్బంది విక్రంరెడ్డి, శాంతికుమార్, కందుకూరి లక్ష్మయ్య, గ్రామస్తులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యూత్ కాంగ్రెస్ కార్యదర్శుగా వెంకట్, సురేష్

మోత్కూరు, ప్రభాతవార్త :
మోత్కూరు మండలంలోని కారుపోతుల వెంకట్, మందుల సురేష్‌లను యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శులుగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు బరె నరేష్ గురువారం ఉత్తర్వులను జారీ చేశారు. ఈ సందర్భంగా కారుపోతుల వెంకట్ మాట్లాడుతూ .. కష్టపడి పని చేసే వారిని పార్టీ గుర్తిస్తుందని, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో పార్లమెంట్ ఎన్నికల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం నిఖార్సయిన కాంగ్రెస్ నాయకుడిలా పనిచేస్తామని, జిల్లాలోని ఎక్కడ ఇంచార్జ్‌గా వంపించినా తమ బాధ్యత నెం వేర్చుతాని తెలియజేస్తూ తమ ని యామకానికి సహకరించిన భువనగిరి పార్లమెంట్ సభ్యుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ మంత్రి రామ్‌రెడ్డి దామోదర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, పోతిశెట్టి



వెంకటేశ్వర్లు, యూత్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బరె నరేష్, రాష్ట్ర కార్యదర్శులు యనగండ్ల సుధాకర్, వెలిమినేటి సురేష్, అసెంబ్లీ ప్రెసిడెంట్ మహ్మద్, అవేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు పైళ్ళ సోమిరెడ్డి, మోత్కూరు మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, టౌన్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రుగౌడ్, మాజీ అసెంబ్లీ ప్రెసిడెంట్ నాయిని ప్రవీణ్‌కుమార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

# బతుకమ్మ చీరల పంపిణీ

తుర్కపల్లి ప్రభాతవార్త:
తుర్కపల్లి మండలంతోపాటు వివిధ గ్రామాల్లో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ జెడ్పి వైస్ చైర్మన్ ధనావత్ బిక్కు నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బతు కమ్మ చీరల పంపిణీ నిర్వహిం




చడం జరుగుతుందని, ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ ఆడపడుచులకు దసరా కానుకగా చీరలను అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహదేవుని శ్రీనివాస్, మండల స్పెషల్ ఆఫీసర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ జింకల శ్యాంసుందర్, సర్పంచులు పడాల వనిత శ్రీనివాస్, పోగుల ఆంజనేయులు, నాంసాని సత్యనారాయణ, సొక్కుల మోహన్ రెడ్డి, కల్లూరి ప్రభాకర్ రెడ్డి, ఇమ్మడి మల్లప్ప, వెన్నకుచి రామ్మోహన్ శర్మ, నాగారం మహేందర్, రమావత్ మంజుల మహేందర్ నాయక్, వంగరి లావణ్య, ఎంపీటీసీలు పలుగుల నవీన్‌కుమార్, గిద్దె కరుణాకర్, బోరెడ్డి వనజ హనుమంత రెడ్డి, మోహన్ బాబు నాయక్, కోమటిరెడ్డి సంతోష, ఎంపీఓ వెంకటేశ్వర్లు, విలేకెలు, అంగన్వాడీ టీచర్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## అనర్హులను గృహలక్ష్మి లబ్ధిదారులుగా ఎంపిక చేశారంటూ జీపీ ఎదుట మహిళల ధర్నా

రాజాపేట ప్రభాతవార్త:
రాజాపేట మండలం కుర్రారం గ్రామానికి చెందిన మహిళలు గురువారం గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ప్ల కార్డులు ధరించి నినాదాలు చేశారు. గృహలక్ష్మి లబ్దిదారులు ఎంపికలో అక్రమాలు జరిగాయని, అర్హులకు కాకుండా అనర్హులకు మంజూరు చేశారని ఆరోపిస్తూ ఆగ్రహించారు. ఈ విషయంపై అధికారులు, ప్రతినిధులు స్పందించాలని డిమాండ్ చేశారు. సర్పంచి కుటుంబం 2 ఇండ్లను మంజూరి చేసుకున్నారని, అదేవిధంగా మంజూరి అయిన మరికొందరు ధనవంతులు, ఇండ్లు ఉన్నవారేనని పేదలు ఇల్లు లేని వారికి మంజూరీ చేయలేదని అన్నారు. ఈ విషయంపై సర్పంచి మమతా బాలస్వామి మాట్లాడుతూ.. గ్రామంలో 75 మంది దరఖాస్తు చేసుకోగా 50 మంది అర్హులు ఉన్నారని, 10 మందికి మొదటి విడతలో మంజూరి అయ్యాయని విడతల వారీగా మిగతా 40 మందికి కూడా గృహలక్ష్మి పథకం మంజూరి అవుతుందని తెలిపారు. ప్రస్తుతం ఎంపికైన లబ్దిదారులు అర్హులేనని ధర్నా చేసిన మహిళల ఆరోపణలు అవాస్తవమన్నారు.



# నరేంద్రమోడీ అబద్ధాలలో కేడీ

మోత్కూరు, ప్రభాతవార్త :
ప్రధానమంత్రి హోదాలో నరేంద్ర మోడీ వచ్చి అబద్దాలు మాట్లాడి తెలంగాణ ప్రజలను మభ్యపెట్టాలని పగటి కలలు కంటున్నాడని, కేటీఆర్‌ను, సీఎంను చేయడానికి నా ఆశీస్సులు కావాలని కేసీఆర్ అడిగాడని మోడీ అంటున్నాడని, రాష్ట్ర ప్రయోజనాల గురించి అడగడానికి పోతే ఈ బధనాం చేసే నీచరాజకీయాలు చేస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మర్రి అనిల్‌కుమార్ మండిపడ్డారు. ఇప్పుడు తెలంగాణ ప్రజలకు లేని ఆలోచన మోడీ కల్పించారని, సమర్ధడు అయిన కేటీఆర్, ముఖ్యమంత్రి అయితే తప్పేముందని అది ఏమన్న నేరగా అని తెలంగాణ ప్రజలు అడుగుతున్నారని, కేటీఆర్‌కు ఉచిత ప్రచారం కల్పించిపోయినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని మర్రి అనిల్‌కుమార్ గురువారం పాత్రికేయులకు తెలిపారు.



## నేడు మోత్కూరులో ఎమ్మెల్యే విస్తృత పర్యటన

మోత్కూరు, ప్రభాతవార్త :
మోత్కూరు మండలంలో తుంగతుర్తి శాసనసభ్యులు డా.గాధరి కిషోర్‌కుమార్ శుక్రవారం పర్యటించనున్నారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 10 గంటలక మోత్కూరు మడలం దత్తప్పగూడెం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్నారని, 11 గంటలకు వై.జె.ఫంక్షన్‌హాల్ ఎనకల ఆయిల్‌ఫాం మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.మండల, మున్సిపాలిటీలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, మహిళా, విద్యార్థి, యువజన విభాగాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# సాగర్ నీటిని విడుదల చేయాలని బిజెపి కిసాన్ మోర్చా ధర్నా

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 5 ప్రభాతవార్త

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు వెంటనే నీరు విడుదల చేసి పంటలను రక్షించాలని డిమాండ్ చేస్తూ భారతీయ జనతాపార్టీ నేరేడుచర్ల కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో గురువారం నేరేడుచర్లలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా కిసాన్ మోర్చ అధ్యక్షులు తాళ్ల నరేందర్‌రెడ్డి, పార్శనబోయిన సత్యంలు మాట్లాడుతూ వర్షాలు సరిగా లేక పొట్టదశకు వచ్చిన పంట పొలాలు ఎండిపోతున్నందున రైతులు విలవిలలాడిపోతున్నారని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం 24 గంటల కరెంటు సరఫరా చేస్తున్నామని ప్రకటిస్తున్న ప్పటికీ అమలు కావడం లేదని ఆరోపించారు. సాగర్ నీటిని వెంటనే విడుదల చేసి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని కోరారు. ఈ రాస్తారోకోలో బిజెపి మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు పార్శనబోయిన విజయ్‌కుమార్, సంకలమద్ది సత్యనారాయణరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బాల వెంకటేశ్వర్లు, పాలకవీడు మండల అధ్యక్షుడు గుండ్రెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, పట్టణ, మండల ఉపాధ్యక్షులు జూలూరి అశోక్, పల్లెపంగ వీరబాబు, కొప్పుల రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శులు కొణతం



నాగిరెడ్డి, ఉరిమిళ్ల రామ్మూర్తి, కార్యదర్శులు రాజేష్‌రెడ్డి, పరమేశ్వర్‌రెడ్డి, బిజెపి నాయకులు తాళ్లూరి రమేష్, మెట్టు మధు, బాలెన వెంకటకృష్ణ, కొదమగుండ్ల మట్టయ్య, రమణ, ఉప్పెల్లి ప్రవీణ్, చింతల చెరువు సతీష్, యడవెల్లి సైదిరెడ్డి, వెన్నం సురేష్, ఓంకార్, చంచల కిరణ్, సతీష్, కిరణ్‌రెడ్డి, రఘునాథరెడ్డి, ఆఫీస్ ఇంఛార్జ్ దేవిరెడ్డి నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వంలో గ్రామాలు సర్వతోముఖాభివృద్ధి

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 5 ప్రభాతవార్త

దేశానికి పల్లె సీమలు పట్టుకొమ్మలని, మహాత్మా గాంధీ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలను సర్వతోముఖాభివృద్ధిగా తీర్చిదిద్దుతున్నట్లు హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని పెంచికల్‌దిన్న, ఎల్లారం గ్రామాలలో నూతనంగా నిర్మించిన పంచాయితీ భవనాలను, పలు రోడ్లకు ప్రారంభోత్సవాలు చేశారు. బతుకమ్మ చీరెలు, యువతకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఇప్పటి వరకు ఏ ప్రభుత్వం చేయని విధంగా గ్రామ పంచాయితీలకు అధిక నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదే పేర్కొన్నారు. బిఆర్ఎస్ పాలనలో అర్హులైన వారందరికీ రాజకీయాలకు అతీతంగా నేరుగా సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పెంచికల్‌దిన్న గ్రామంలో ఐదు దశాబ్దాలుగా జరగని అభివృద్ధి కేవలం 4 సంవత్సరాలలో జరిగిందన్నారు. నియోజకవర్గవ్యాప్తంగా 12 వేల మందికి కళ్యాణలక్ష్మి, షాదీముబారక్, 44 వేల మందికి పింఛన్లు, 80వేల మందికి రైతుబంధు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. పెంచికల్‌దిన్న గ్రామంలో నూతనంగా 173 మందికి పింఛన్లు మంజూరు చేయించానన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్నపథకాలు దేశంలో ఎక్కడ లేవన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలను ప్రజలు నమ్మే పరిస్తితి లేదన్నారు. గతంలో నియోజకవర్గాన్ని పాలించిన నాయకులు గ్రామాల అభివృద్దిని పట్టించుకోలేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుండి రూ.4 వేలకోట్లు తీసుకువచ్చి నియోజకవర్గాన్ని



ఆదర్శంగా తీర్చిదిద్దానని అన్నారు. నియోజకవర్గంలోని నా కుటుంబసభ్యులకు ఏ సమస్య వచ్చినా అర్ధరాత్రి అయినా నా దృష్టికి వస్తే పరిష్కరిస్తానన్నారు. రానున్న ఎన్నికలలో ప్రతిపక్ష పార్టీల మాయ మాటలు నమ్మకుండా అభివృద్ధి చేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి లకుమళ్ల జ్యోతిభిక్షం, వైస్ ఎంపిపి తాళ్లూరి లక్ష్మినారాయణ, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, ఎల్లారం సర్పంచ్ విజయలక్ష్మి శేఖర్‌రెడ్డి, ఎంపిటిసి ఎల్లబోయిన లింగయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సోమగాని మురళి, సహకార సంఘ చైర్మన్లు శాఖమూరి శ్రీకాంత్, అనంతు శ్రీనివాస్‌గౌడ్, ఎంపిడివో శంకరయ్య, ఎంపివో విజయకుమారి, ఏపివో శేఖర్, పంచాయితీ రాజ్ ఈఈ వెంకటయ్య, ఏఈ మధు, గ్రామ కార్యదర్శులు పొలిశెట్టి శ్రీను, సంజీవ, నాయకులు చింతకుంట్ల సోమిరెడ్డి, ఆకుల జగతయ్య, నాగార్జున, శంకర్

# సంక్షేమం అభివృద్ధితోనే ఆకర్షితులై పార్టీలో చేరికలు

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 5 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా పరిపాలిస్తున్నందున ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని హుజూర్‌నగర్ శాసనసభ్యులు శానంపూడి సైదిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని చిల్లేపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు బిఆర్ఎస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఎంతో మంది ఆకర్షితులవుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను, సంక్షేమ పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి గడప గడపకు వివరించాలని సూచించారు. దేశం మెచ్చే విధంగా పరిపాలన సాగిస్తున్న కెసిఆర్ నాయకత్వాన్ని బలపరుస్తూ రానున్న ఎన్నికలలో నన్ను గతంలో వచ్చిన మెజార్టీ కంటే ఎక్కువ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కొత్త, పాత అనే తేడా లేకుండా అందరు ఒకటేనని, అది బిఆర్ఎస్ కుటుంబం అని అన్నారు. పార్టీలో చేరిన వారిలో టిడిపికి చెందిన వార్డు మెంబర్లు లింగయ్య, మరియమ్మ, యూత్ అధ్యక్షుడు గోపి, బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ సైదులుతోపాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన సుమారు 100మంది పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల



అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, ఎంపిపి లకుమళ్ల జ్యోతిభిక్షం, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, బిఆర్ఎస్ పట్టణ ఇంఛార్జ్ కొణతం సత్యనారాయణరెడ్డి, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మత్స్యశాఖ చైర్మన్ పేరబోయిన వీరయ్య, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, గ్రంథాలయ చైర్మన్ గుర్రం మార్కండేయ, చిల్లేపల్లి సహకార సంఘ చైర్మన్ అనంతు శ్రీను, మండల ప్రధాన కార్యదర్శి లింగయ్య, నాయకులు సందీప్‌రెడ్డి, జగతయ్య, నాగరాజు, నాగార్జున, శ్రీను, నారాయణ, రాజేష్, శేఖర్, నాగయ్య, నగేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా సాయినాధుని పల్లకీ సేవ ఉత్సవం

మేళ్ళచెరువు అక్టోబర్ 5 ప్రభాతవార్త

స్థానిక శ్రీషిర్డీ సాయిబాబా ఆలయంలో గురువారం సందర్భంగా పల్లకీ సేవ ఉత్సవం, హారతులు, పంచామృత అభిషేకములు, అన్న ప్రసాద వితరణ, భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ,సురేంద్రశర్మ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 5 ప్రభాతవార్త



ప్రభుత్వం మధ్యాహ్న భోజన కార్మికులకు పెంచిన వేతనాలు, పెండింగ్ బిల్లులను వెంటనే చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో నేరేడుచర్ల మండల విద్యాధికారి కార్యాలయం ముందు గురువారం ధర్నా నిర్వహించారు. స్థానిక సిఐటియు కార్యాలయం నుండి ఎంఈవో కార్యాలయం వరకు ప్రదర్శనగా వెళ్లి ఎంఈవో కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి మాట్లాడుతూ కార్మికులకు పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలని, నిత్యావసర సరుకుల ధరలు, వంటగ్యాస్ ధరలు తగ్గించాలని అన్నారు. డ్రెస్ కోడ్ కాటన్ దుస్తులు ఇవ్వాలని, గుర్తింపు కార్డులు, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, అక్రమ తొలగింపులు అరికట్టి రాజకీయ వేధింపులు ఆపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు కొండపల్లి వరలక్ష్మి, మొగిలిచర్ల రుద్రమ్మ, కుంకు ఆదిలక్ష్మి, ముత్తమ్మ, చంద్రమ్మ, పెద్దమ్మ, ధనమ్మ, శారద, నాగమ్మ, పూలమ్మ, సుబ్బలక్ష్మి, కోదాటి సైదులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యపేట జిల్లాలో మున్సిపాల్టీల అభివృద్ధికి రూ.150 కోట్లు ఎస్‌డిఎఫ్ నిధులు మంజూరు

నేరేడుచర్లటౌన్ అక్టోబర్ 5 ప్రభాతవార్త

సూర్యపేట సభలో ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన మున్సిపాల్టీల అభివృద్ధికి రూ.150 కోట్ల నిధులు పరిపాలన మంజూరు చేస్తూ జివోను విడుదల చేశారు. దీనిలో భాగంగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని హుజూర్‌నగర్ మున్సిపాల్టీ, నేరేడుచర్ల మున్సిపాల్టీలకు రూ.25 కోట్ల చొప్పున రూ.50 కోట్లు పరిపాలన మంజూరు చేయడం జరిగింది. సూర్యపేట జిల్లాలోని మున్సిపాల్టీలకు మొత్తం రూ.150 కోట్లు పరిపాలన మంజూరు అయ్యాయి. దీంతో సూర్యపేట జిల్లాలోని మున్సిపాల్టీలకు మహర్దశ చేకూరనుంది

# కుల సంఘ భవనాలు ఆత్మ గౌరవానికి ప్రతీక

ప్రభాతవార్త సూర్యపేట

కుల సంఘ భవనాలు ఆత్మ గౌరవానికి ప్రతీకగా నిలుస్తాయని, సర్వ కుల మతాల సమ్మేళనమే సూర్యపేట అని, అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రమైన సూర్యపేటలో గురువారం పెరిక సదన్, ఆర్యవైశ్య భవన్, గౌడ్, రెడ్డి సంక్షేమ భవన్, పిఆర్‌టియు భవన్‌తోపాటు 19 కుల, ఉద్యోగ సంఘ భవనాలకు మంత్రి శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం కుల వృత్తులను ప్రోత్సహిస్తుందని, ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. కుల సంఘాలలో నిరుపేదలు భవనాలలో శుభ కార్యాలు, ఇతర కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి ఉపయోగపడతాయన్నారు. సూర్యపేటలో అన్ని కుల, మతాలకు రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి జరుగుతుందన్నారు. సాధ్యమైనంత తొందరలో భవనాల నిర్మాణాలు పూర్తి గావించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్,



మున్సిపల్ చైర్మన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, ఆయా కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేట సెక్టార్ అంగన్వాడీ టీచర్లను ఇబ్బంది పెడుతున్న సూపర్వైజర్



**రాజాపేట ప్రభాతవార్త:**
రాజాపేట సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ టీచర్లను సంబంధిత సూపర్వైజర్ ఇబ్బందులకు గురి చేస్తున్నారు. సమ్మె చేస్తున్న సమయంలో విరమణ తర్వాత సంబంధిత సూపర్వైజర్ టీచర్ల పట్ల ప్రవర్తించిన తీరుపై పలువురు ఆక్షేపణ చేస్తున్నారు. సమ్మె విరమణ తర్వాత గురువారం పలువురు ఆక్షేపణ చేస్తున్నారు. సమ్మె విరమణ తర్వాత గురువారం విధుల్లో చేరేందుకు అంగ్వాడీ టీచర్లు ఉదయం 8:30 గంటల వరకే కేంద్రాలకు చేరుకోగా తాళాలు వేసి ఉండడంతో సంబంధిత తాళం చెవిలు సూపర్వైజర్ వద్ద పెట్టుకొని మధ్యాహ్నం 12 గంటల తర్వాత ఇబ్బందులకు గురి చేస్తూ అప్పగించారు. దీంతో కేంద్రాలకు వచ్చిన పిల్లలు అంగన్వాడీ కేంద్రం ముందు దిక్కుతోచని స్థితిలో కూర్చున్నారు. మిగతా బొందుగుల సెక్టార్‌లోని అంగన్వాడీ కేంద్రాలు సకాలంలో తెరిచి పిల్లలకు ఆహారాన్ని, గుడ్లను అందించారు. కాగా రాజాపేట సెక్టార్ సూపర్వైజర్ బంధువుల సెక్టార్ విధానాలకు విరుద్ధంగా రాజాపేట రైతు వేదిక వద్దకు టీచర్లను రమ్మని, రెండు గంటల వరకు వేచి చూసేలా చేసి మధ్యాహ్నం 12 గంటల తర్వాత సంబంధిత తాళపు చెవులు టీచర్లకు అందేశారు. ఈ విషయం తెలిసిన విలేకరులు సిడిపిఓకు వివరణ కోసం ఫోన్ చేయగా పూర్తి వివరాలు తెలుసుకొని స్పందిస్తానని చెప్పారు. రాజాపేట సెక్టార్ సూపర్వైజర్ విధానా3లతో సంబంధిత అంగన్వాడీ కేంద్రాల పిల్లలు లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారు. సమ్మె సమయంలో ఉత్సాహం చూపిన సంంధిత సూపర్వైజర్ నిబంధనల ప్రకారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నడుచుకుంటున్నానని చెప్పి సమ్మె విరమణ తర్వాత మధ్యాహ్నం వరకు ఓ విధమైన సతాయింపులకు గురిచేయడం ఎంతవరకు సభభని ఈ విషయంపై కలెక్టర్ స్పందిచంఆలని పలువరు కోరారు.

# పోలీస్ కొలువుల్లో సత్తాచాటిన తుర్కలషాపురం

**గుండాల ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం బుధవారం విడుదల చేసిన పోలీస్ ఫలితాల్లో గుండాల మండలం తుర్కలషాపురం యువత సత్తా చాటింది. గ్రామంలో మొత్తం ఒకేసారి ఆరు మంది ఉద్యోగాలు కొట్టి ఔరా అనిపించారు. వారిలో చీలువేరు నవీన్, జ్యోతి వినోద్, కొండ లింగుస్వామి, జక్కుల లింగుస్వామి, వంగూరి నాగరాజు, వంగూరి అనిల్ అసాధారణ ప్రతిభ చటారు. వారికి ప్రజాప్రతినిధులు, ప్రజలు, స్నేహితుల నుంచి అభినందనలు వెళ్లువెత్తుతున్నాయి. గత దశాబ్ద కాలంగా ప్రభుత్వం పోలీస్ నియామక రిక్రూట్మెంట్ బోర్డు చేసిన ప్రకటనలో ఇదే గ్రామం నుంచి ఇద్దరు ముగ్గురు యువకులు పోలీసు కొలువుకు ఎంపిక జరుగుతున్నారు. గతంలో ఇదే గ్రామంలో నుంచి ఆర్మీ, నేవీ, డిఫెన్స్, రైల్వే, శాఖలో విధులు నిర్వహించడానికి యువకులు ఎంపిక అయ్యారు. ఇదే గ్రామం నుంచి సురిగెల వెంకన్న అనే యువకుడు తొలుత కానిస్టేబుల్ ఎంపికై ఎస్సై కొలువును కొట్టారు. ఆనతి కాలంలో ఎస్సై నుంచి నేడు సీఐగా విధులు నిర్వహిస్తూ గ్రామ యువతకు స్ఫూర్తిగా నిలిచారు.

# సంక్షేమ పథకాల ఎంపీకలపై బీఆర్ఎస్‌ను నిలదీయాలి

**భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:**
సంక్షేమ పథకాలపై బీఆర్ఎస్‌ను నిలదీయాలని సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. గురువారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో ధనలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో సీపీఎం పార్టీ మండల స్థాయి రాజకీయ శిక్షన తరగతులను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గొప్పలు చెప్పుకుంటూ సంక్షేమ పథకాలను పేద, మధ్య తరగతి ప్రజలకు అమలవుతూన్నయని, గొప్పలు చెబుతూ చెట్టు పేరు చెప్పి కాయల అమ్ముతున్నారని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల విషయాల్లో కేవలం బీఆర్ఎస్ కార్యకర్తలకు తప్ప నిజమైన అర్హులకు ఇచ్చిన దాఖలాలు లేవని, ఇప్పటికైనా గ్రామసభల ద్వారా ఎంపిక చేసి నిజమైన అర్హులను గుర్తించి డిమాండ్ చేశారు. యాదాద్రి జిల్లాలో దళితబంధు, గృహలక్ష్మి ఎంపిక లోపాల తీరుపై జిల్లా కలెక్టర్ సరైన ప్రకటన చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామాల్లో పర్యటించే ఎమ్మెల్యేలను ప్రజలు సమస్యలపైన నిలదీయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, పార్టీ మండల కార్యదర్శి పగిళ్ల లింగారెడ్డి, పట్టణ కార్యదర్శి కోడె బాల నరసింహ, సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు ప్రసాదం, విష్ణు, కోట రామచంద్ర రెడ్డి, అందెల జ్యోతి, గూడూరు బుచ్చిరెడ్డి, మంచాల మధు, మండల కమిటీ సభ్యులు నెలకండి జంగయ్య, బిక్షపతి, సభ్యులు లక్ష్మయ్య, జగన్, నాయకులు లావణ్య, వేదిక మలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# బెడబుడగ జంగాల నూతన మండల కమిటీ ఎన్నిక

**వలిగొండ, ప్రభాతవార్త :**
తెలంగాణ బెడ బుడగ జంగాల పోరాట సమితి మండల కమిటీ గురువారం జిల్లా అధ్యక్షుడు కళ్ళెం ముత్తు ఆధ్వ్యంలో ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగాఎదురుగట్ల స్వామి, ఉపాధ్యక్షుడిగా ఎదురుగట్ల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి కళ్ళె రాములు, కార్యదర్శి కళ్ళెం వెంకటేశం, కోశాధికారికారిగా పర్వతం నర్సింహ్, సభ్యులుగా రేవెల్లి జాషువ, సల్ల యాదగిరిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర



అధ్యక్షుడు పర్వతం గిరి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కళ్లెం వెంకటేశం, రాష్ట్ర సలహాదారుకు ఎదురుగట్ల రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు ముగ్గ మచ్చగిరి, పర్వతం యాదగిరి, ఎదురుగట్ల యాదగిరి, పర్వతం జన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

# వాసాలమర్రి గ్రామంలో ముగ్గురికి కానిస్టేబుల్ ఉద్యోగాలు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**
టీఎస్ పోలీస్ కానిస్టేబుల్ తుది పది తల విడుదల అవ్వగా యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన ముగ్గురు యువకులకు పోలీస్ ఉద్యోగాలు వచ్చాయి. గ్రామానికి చెందిన బెజ్జనమైన సాయికుమార్, గోనె సందీప్, చిన్న రాజు నరసింహులుకు పోలీసు ఉద్యోగాలు వచ్చాయి. గ్రామంలో ముగ్గురికి పోలీసు ఉద్యోగాలు రావడం పట్ల గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.





# బిఆర్ఎస్ పార్టీలోకి భారీ చేరికలు

**తుర్కపల్లి ప్రభాతవార్త:**
తుర్కపల్లి మండలం ఇబ్రహీ ంపూర్ గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు యా దగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని గొంగిడి నిలయంలో ఐసీసీబీ ఛైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఇబ్రహీంపూర్ స ర్పంచ్ నాగారం మహేందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలోకి చేరారు. గొంగిడి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వేలాది జనం పార్టీలో చేరుతన్నారని అన్నారు. మాజీ సర్పంచ్ ఎడ్ల నీరజ అమరేందర్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు బూరుగు మధుసూదన్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






# రఘునాధపురంలో బతుకమ్మ చీరల పంపిణీ చేసిన పల్లె సంతోష్ కుమార్ గౌడ్

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట మండలం రఘునాధపురం గ్రామపంచాయతీ ఆవరణలో గురువారం బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాజాపేట మండలం యువజన అధ్యక్షులు పల్లె సంతోష్ గౌడ్ హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ అంటే సాంస్కృతి సాంప్రదాయాలకు పుట్టినిల్లు అని, ప్రతి సంవత్సరం బతుకమ్మ పండుగకు ఆడపడుచులు అందరికీ చీరల పంపిణీ చేయడం ద్వారా నేత కార్మికులకు జీవనోపాధి కల్పించడం చాలా హర్షించదగ్గ విషయమని అన్నారు. ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు కట్టుకోవడం ఒక కల కాగా అందుకు అనుగుణంగా సీఎం కేసీఆర్ మహిళల పేరుణ ఇల్లు కట్టుకోవడానికి రూ.3లక్షలు ఆర్థిక సాయం అందించడం హర్షించదగ్గ విషయమని, చన్నీళ్ళకు వేడి నీళ్ళు తోడు అన్నట్లుగా కొత్తగా ఇల్లు కట్టుకునే వారికి ప్రభుత్వం సహాయం అందించడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె ప్రవీణ్ గౌడ్, వార్డు మెంబర్లు బొమ్మ నరేష్, బత్తెం సిద్దిరాములు, బల్ల మురళి, కల్లకుంట్ల కరుణాకర్, బిఆర్ఎస్ నాయకులు కటకం పెద్ద వెంకటేశం, బోగ రాజు, కటకం చిన్న వెంకటేశం, గుర్రం సిద్ధిరాములు, కలకుంట్ల పోచయ్య, పులి నవీన్, బత్తెం కనకరాజు, ఎర్ర శ్రీశైలం, పిట్టల వెంకటేష్, గొర్రెంకల సాయి, కర్రె కిషన్, తుంగ అక్షయ్, గ్రామ మహిళలు పాల్గొన్నారు. అనంతరం గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ కాపీలను అందజేశారు.

# మృతురాలి కుటుంబానికి సాయం చేసిన స్వాతి చికెన్ సెంటర్ కేదారి

**రాజాపేట ప్రభాతవార్త:**



రాజాపేట గ్రామంలో మరణించిన డప్పు కళ్యాణి కుటుంబానికి స్వాతి చికెన్ సెంటర్ కేదారి గౌడ్ గురువారం 50 కేజీల బియ్యం అందజేశారు. కుటుంబాన్ని పరామర్శించి మానసికంగా ధైర్యం అందించారు. ఈ కార్యక్రమంలో మిత్రులు రాజు, రమేష్, కనకయ్య, రాజయ్య, శ్రీశైలం, యాదగిరి, కర్ణాకర్, వెంకటేష్, సిద్ధులు, లక్ష్మణ్, మహేష్, వీరస్వామి, లక్ష్మయ్య, పురేందర్, నరసింహ, వేణు, బాబు, నాగరాజు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేదారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

# నేటి నుంచి కాంగ్రెస్ పార్టీ ప్రజా దీవెన యాత్ర

**కాంగ్రెస్ ఇన్‌ఛార్జి, డిసిసి అధ్యక్షులు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్**

గోదావరిఖని, ప్రభాతవార్త.

రామగుండం నియోజక వర్గంలో శుక్రవారం నుంచి ప్రజా దీవెన యాత్ర ప్రారంభిస్తున్నట్లు రామగుండం నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ తెలిపారు. . ప్రజాదీవెన పేరుతో నేటి నుంచి కొనసాగే ఈ యాత్ర రోజూ 4 డివిజన్ల చొప్పున పర్యటిస్తామని తెలిపారు. వీటితోపాటు నియోజక వర్గంలోని గ్రామ గ్రామాన కూడా పర్యటించి ప్రజల దీవెనలు పొందుతామని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల కాలంలో ప్రజలకు చేసిన మోసాలను, అవినీతి, అక్రమాలను, కుటుంబ పాలనను వివరిస్తూ, ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టబోయే ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామని ఆయన తెలిపారు. ఇటీవల కాంగ్రెస్ పార్టీ అధినేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున్ కార్గే లాంటి ప్రముఖులు రాష్ట్రానికి వచ్చి రాష్ట్ర ప్రజలకు చేసిన ఆరు గ్యారెంటీలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. ఇందులో ముఖ్యంగా మహిళలకు వర్తింపజేసే 2500 పెన్షన్, గృహలక్ష్మి కింద 200 యూనిట్ల ఉచిత కరెంట్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండ్ సరఫరా చేస్తామని, విద్యార్థులకు పది లక్షల రూపాయల విద్యాభృతి, రైతులకు 2లక్షల రుణ మాఫీ, 15వేల రూపాయల రైతు బంధు, కౌలు రైతులకు కూడా వర్తించేలా కాంగ్రెస్ పార్టీ ప్రకటించిందని, రేషన్ కార్డుకు పోతే తొమ్మిది వస్తువులు పంపిణీ జరిగేలా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలులోకి తెస్తామని ఆయన తెలిపారు. తప్పకుండా కెసిఆర్ అవినీతి పాలనను విసిగెత్తిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఆహ్వానిస్తున్నారని ఈ సారి రాష్ట్రంలో తప్పకుండా



అధికారంలోకి వస్తామని ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ రామగుండంలో డబ్బును విచ్చలవిడిగా ఖర్చు పెడుతూ హంగామా చేస్తున్నారని, మరో హుజూరాబాద్ ఉప ఎన్నికలా డబ్బులను విచ్చలవిడిగా చల్లుతున్నారని, నాయకులను లక్షల రూపాయలు పెట్టి కొనుగోలు చేస్తున్నారని మక్కాన్‌సింగ్ ఆరోపించారు. తమను ప్రజలు ఎక్కడ వెళ్తున్న అక్కున చేర్చుకుంటున్నారని, ఇందిరమ్మ రాజ్యం మళ్లీ రావాలని అందరూ ఎదురు చూస్తున్నారని, తమకు డబ్బుతో అమ్ముపోయే నాయకుల కంటే ప్రజా దీవెనలు అత్యంత ముఖ్యమని, తాము ఈ ప్రజాదీవెన కార్యక్రమం చేపడుతున్నామని అన్నారు. శుక్రవారం నుంచి ఆర్జీ 2 ఏరియాలోని ఓసిపి 3లోని అమ్మవారి ఆలయంలో పూజలు జరుపుకొని, ఈ ప్రజా యాత్రను ప్రారంభిస్తామని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో రామగుండం కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేశం, కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ మహంకాళి స్వామి, కార్పొరేటర్లు ముస్తాఫా, సనా ఫక్రుద్దీన్, పెండ్యాల మహేష్, నాజీమోద్దిన్ తదితరులున్నారు.

## గీత కార్మికుల సంక్షేమానికి కృషి

చందుర్తి, ప్రభాతవార్త.

గీత కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తుందని చందుర్తి ఎంపిపి బైరగోని లావణ్య రమేష్ అన్నారు. చందుర్తి మండలంలో నర్సింగాపూర్ గ్రామంలో గీత పారిశ్రామిక సంఘం ఆధ్వర్యంలో పొట్టి తాటి చెట్టు విత్తనాలను ఎంపిపి బైరగోని లావణ్య రమేష్ గురువారం నాటారు. ఈ సందర్భంగా ఎంపిపి లావణ్య మాట్లాడుతూ మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ సహకారంతో హైబ్రిడ్ తాటి విత్తనాలను బీహార్ రాష్ట్రం నుంచి తీసుకు రావడం జరిగిందని, సుమారు 6వేల విత్తనాలను మండలంలోని వివిధ గ్రామాలకు అందజేయడం జరిగిందని అన్నారు. నాలుగు సంవత్సరాల కాలంలోనే గీత కార్మికులకు వీటి ప్రయోజనాలు పొందవచ్చునని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికుల కోసం నీరా కేఫ్, హైబ్రిడ్ తాటి చెట్టు, సేఫ్టీ



మోకులను అందజేయడం జరుగుతుందని అన్నారు. గీత కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌడ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి బైరగోని రమేష్, ఎక్సైజ్ సిఐ రాము, వ్యవసాయాధికారి దుర్గా రాజు, గౌడ సంఘం అధ్యక్షులు మురళీ గౌడ్, ఉపాధ్యక్షులు దశరథం గౌడ్, దేవా గౌడ్, మల్లేశం గౌడ్, శ్రీనివాస్ గౌడ్, తదితరులున్నారు.

## కష్టపడి చదివితే విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చు

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

విద్యార్థులు కష్టపడి చదివితే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చునని మంథని మున్సిపల్ చైర్‌పర్సన్ పుట్ట శైలజ అన్నారు. గురువారం కమాన్‌పూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని 8, 9 వ తరగతులకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు రావుస్ ఈఎన్‌టి ఆసుపత్రి సౌజన్యంతో విద్యార్థులకు షూలను ఉచితంగా అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు భవిష్యత్తు కోసం నిర్దేశిత లక్ష్యాలను ఎంచుకుని గమ్యాన్ని చేరేందుకు కృషిచేయాలన్నారు. రావుస్ ఆసుపత్రిఅధినేత జీవిఎస్ రావు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులను గురువులను పూజించాలన్నారు. విద్యార్థులు సమాజంలో మంచి ప్రవర్తనతో ఉండాలన్నారు. విద్యార్థులు విభిన్న రంగాల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆదిశగా ప్రణాళికలను సిద్ధం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి అధినేత రావుస్ దంపతులను సన్మానించారు. ఈ



కార్యక్రమంలో కమాన్‌పూర్ సర్పంచ్ నీలం సరిత ఎంపిపి రాచకొండ లక్ష్మి, ఎంపిటిసిలు కోలేటి చంద్రశేఖర్, బోనాల వెంకటస్వామి, ఇంతియాజ్, ట్రస్టు సభ్యుడు పుట్ట శ్రీ హర్ష, పాఠశాలహెచ్ఎం, పల్లెపాటి సంపత్‌రావుతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు ఎల్ఐసీ ఏజెంట్లతో ఎమ్మెల్యే సతీష్‌కుమార్ ఆత్మీయ సమ్మేళనం

చిగురుమామిడి, ప్రభాతవార్త

హుస్నాబాద్ నియోజక వర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన ఎల్ఐసీ ఏజెంట్లతో ఎమ్మెల్యే ఒడితెల సతీష్‌కుమార్ శుక్రవారం రోజున జరిగే ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొంటారని హుస్నాబాద్ బ్రాంచీ లియాఫీ (భారతీయ జీవిత భీమా ఏజెంట్ల సమాఖ్య 1964) సంఘ అధ్యక్షుడు పొల్సాని బాపురావు గురువారం రోజున ఒక ప్రకటనలో తెలిపారు. వీరు మాట్లాడుతూ ఈ సమావేశంలో ఏజెంట్ల సంఘ నూతన భవన నిర్మాణంకు సంబంధించిన అంశాలు ప్రధానంగా చర్చకు వస్తాయని, ఈ ఆత్మీయ సమ్మేళనానికు ప్రతి ఒక్క ఎల్ఐసీ ఏజెంట్ మిత్రుడు తప్పకుండా హాజరు కావాలని, కార్యక్రమాన్ని విజయవంతం చేయుటలో అందరూ కృషి చేయాలని వారు కోరారు. వీరస్వామి, కొమురెల్లి తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ

కమాన్‌పూర్ - ప్రభాతవార్త

కమాన్‌పూర్ మండలంలోని పెంచికల్‌పేట గ్రామంలో గురు వారం మహిళలకు బతుకమ్మ చీరలను సర్పంచ్ కొండా వెంకటేష్ పంపిణీ చేశారు. స్థానిక గ్రామపంచాయితీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మ హిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జీ ఎంపిడివో శేష య్యసూరితో పాటు ఉపసర్పంచ్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



## కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన యువకుడికి సన్మానం

చందుర్తి, ప్రభాతవార్త.



బుధవారం విడుదలైన కానిస్టేబుల్ ఫలితాల్లో చందుర్తి మండల కేంద్రానికి చెందిన అక్కనపల్లి హరీష్ ఉద్యోగం సాధించడంతో స్థానిక నాయకులు గురువారం హరీష్‌ను సన్మానించారు. అక్కనపల్లి చొక్కయ్య, లక్ష్మి దంపతుల కుమారుడు హరీష్ టిఎస్‌పిఎస్‌పి ఫలితాల్లో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. తండ్రి చిన్నప్పుడే మృతి చెందడంతో కష్టపడి చదివి కానిస్టేబుల్‌గా ఎంపికయ్యాడు. కానిస్టేబుల్‌గా ఎంపికైన హరీష్‌ను చందుర్తి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు గొట్టె ప్రభాకర్, పులి సత్యం గౌడ్, లింగంపల్లి అజయ్, పోతరాజు రవి తదితరులు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా హరీష్‌ను నాయకులు కొనియాడారు. అలాగే స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు మహమ్మద్ అజీమ్ కూడా హరీష్‌ను సన్మానించాడు.

## బతుకమ్మ పండుగ కానుకగా మహిళలకు చీరలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త.



తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవాన్ని పెంపొందించే విధంగా ప్రతి బతుకమ్మ పండుగకు ప్రభుత్వం చీరలను పంపిణీ చేస్తుందని మున్సిపల్ చైర్ పర్సన్ ముత్యం సునీత అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని పూసాల 13, 14వ వార్డులలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారం భించి మాట్లాడారు. ఆడ పడుచుల ఆత్మగౌరవం పెంపొందించే విధంగా ప్రతి బతుకమ్మ పండుగకు ప్రభుత్వం చీరలు పంపిణీ చేస్తుందని అన్నారు. మహిళల సంక్షేమానికి సిఎం కెసిఆర్ అనేక రకాల పతకాలను రూపొందించి అమలు చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ గుర్రాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర మౌనిక శ్రీనివాస్, సిద్ధ తిరుపతి, అంగన్‌వాడీ టీచర్లు, ఆర్‌పిలు పలువురు పాల్గొన్నారు.

## కళారత్న అవార్డుకు ఎంపికైన వెంగల అశ్రిత

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



యైటింక్లయిన్‌కాలనీకి చెందిన ఫోటో గ్రాఫర్ వెంగల లక్ష్మణ్ కుమార్తె వెంగల అశ్రిత కళారత్న అవార్డుకు ఎంపికయ్యారు. బ హుజన సాహిత్య అకాడమీ నేషనల్ కమిటీ ఆఫ్ ఇండియా 2023 సంవత్సరానికి గాను కళ రత్న అవార్డుకు వెంగళ అశ్రితను ఎంపిక చేసింది. ఈ మేరకు సంస్థ చైర్మన్ నల్లా రాధాక్రిష్ణ చేతుల మీదుగా హైదరాబాద్‌లోని కార్యాలయంలో అవార్డు ఎంపిక ఆహ్వాన పత్రాన్ని అందుకున్నారు. అక్టోబర్ 15న ఢిల్లీలో జరుగనున్న 4వ కాన్ఫరెన్స్‌లో దేశ వ్యాప్తంగా ఎంపికైన అవార్డు గ్రహీతలకు సన్మానం చేయనున్నట్లు తెలిపారు. చిన్నారి కళా రంగంలో ఎంతగానో రాణిస్తూ పలువురి మన్ననలు పొందారని గుర్తు చేశారు. ఈ నేషనల్ కళా రత్న అవార్డును అందజేసిన బిఎస్ఎ జాతీయ అధ్యక్షులు నల్లా రాధాక్రిష్ణ, రాష్ట్ర అధ్యక్షులు ఎం.ఎం.గౌతమ్, రాష్ట్ర కార్యదర్శి కనుకుంట్ల విజయ్ కుమార్, అవార్డు సెలెక్షన్ కమిటీ సభ్యులు పానుగంటి రాజలింగంకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

# అసౌకర్యాల నడుమ ఆర్టీవో కార్యాలయం

**కోదాడ టౌన్ ప్రభాతవార్త :** కోదాడ ప్రాంతీయ రవాణా కార్యాలయం అసౌకర్యాల నడుమ కొనసాగుతుంది. రాష్ట్ర ప్రభుత్వానికీ లక్షలాది రూపాయల ఆదాయం అందిస్తున్న రవాణా కార్యాలయం ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడంతో పలువురు తీవ్ర అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోదాడ ప్రాంతీయ రవాణా కార్యాలయం కోదాడ ఖమ్మం రహదారిపై పట్టణ శివారులో అద్దె భవనంలో అసౌకర్యాలు నడుమ కొనసాగుతుంది. నిత్యం కార్యాలయానికి వివిధ పనుల నిమిత్తం పెద్ద సంఖ్యలో ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. ఈ కార్యాలయంలో ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో పలువురు ఇబ్బందులు సరి అయిన ప్రదేశం లేకపోవడంతో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పనుల నిమిత్తం వచ్చే వారికి కనీసం కూర్చునేందుకు సరి అయిన ప్రదేశం లేకపోవడంతో కార్యాలయ సమీపంలోని చెట్ల కింద వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. దీనికి తోడు కార్యాలయానికి వచ్చిన మహిళలకు ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోంటున్నారు. ఆదాయాన్ని సమకూర్చే ఈ కార్యాలయానికి వచ్చిన మహిళలకు ఎలాంటి సౌకర్యాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆదాయాన్ని సమకూర్చే ఈ కార్యాలయానికి భూమిని కేటాయించాలని దీర్ఘకాలికంగా పలుమార్లు రెవెన్యూ అధికారులను కోరిన పట్టి పట్టనట్లు వ్యవహరించడంతో ప్రజలు సమస్యలు కొనసాగుతున్నాయి. ఈ కార్యాలయానికి సమీపంలో శాంతినగర్



వద్ద సర్వే నెంబర్ 610లో 10 ఎకరాల ప్రభుత్వంపై ఉన్నప్పటికీ ఈ కార్యాలయానికి కేటాయించడానికి రెవెన్యూ అధికారులు ఎలాంటి చర్యలు పాకపోవడంతో ప్రజల సమస్యల మధ్యనే తమ పనులను ముగించుకోవాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోదడ ప్రాంతీయ ప్రాంతీయ రవాణా కార్యాలయానికి భూమిని కేటాయించి కార్యాలయానికి వచ్చే వారికి సౌకర్యాలు కల్పించాలని పలువురు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు.

# నేటి నుండి అల్పాహారం ప్రారంభం



**వలిగొండ, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ విద్యార్థులు అస్వస్థతకు గురి కాకూడదని ఉదయం అల్పాహారం అందించే కార్యక్రమానికి నేడు శ్రీకారం చుట్టనుంది. భువనగిరి అ ా స ం బ్లీ నియోజకవర్గంలో వలిగొండ శ్రీవెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎంపిక చేయగా గురువారం జిల్లా కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి క్షేత్రస్థాయి పరిశీలన చేసి మధ్యాహ్న భోజన నిర్వాహకులకు తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం సాహోపేతమైనదని, ఈ అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు వినియోగించుకోవాలని, పోషకాలు గల ఆహారం అందించి తీసుకున్నాడని అన్నారు. అల్పాహారాన్ని మెను ప్రకారమే అందించేలా స్థానిక అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ అల్పాహారం కార్యక్రమాన్ని భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రారంభించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్‌లు భాస్కరరావు, వీరారెడ్డి, డీఈవో నారాయణరెడ్డి, డీపీవో సునంద, డీఎల్‌పీవో సాధన శ్రీధర్, ఎంపీవో కేదారేశ్వర్, ఏపీవో జాని, హెచ్.ఎం.భాస్కర్, స్థానిక సర్పంచ్ బొళ్ల లలిత శ్రీనివాస్, ఉపాధ్యాయులు, పీఈటీలు తదితరులు పాల్గొన్నారు.

# యాదవుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



**ప్రభాతవార్త సూర్యాపేట :** రాష్ట్ర ప్రభుత్వం యాదవుల సంక్షేమానికి కృషి చేస్తుందని పెద్దగట్టు లింగమంతుల స్వామి ఆలయానికి గుర్తింపు తెచ్చింది బిఆర్ఎస్ అని స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. పెద్దగట్టు లింగమంతుల స్వామి ఆలయానికి నూతనశోభ సంతరించుకుందన్నారు. రూ.50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న గోపురాలకు గురువారం మంత్రి శంకుస్థాపన చేసిన అనంతరం మాట్లాడారు. 2014 నుంచి పెద్దగట్టు అభివృద్ధిపై మంత్రి ప్రత్యేక చొరవ చూపారు. యాదవుల పక్షపాతి ముఖ్యమంత్రి కెసిఆర్ అని జగదీష్‌రెడ్డినడ పేర్కొన్నారు. యాదవుల సంక్షేమానికై గొర్రెల పంపిణీ పథకాన్ని ప్రవేశపెట్టి మాంసం ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రాన్ని నెంబర్‌వన్‌గా ఉంచినట్లు తెలిపారు. ఆలయంలో కోనేరు గెస్ట్‌హౌజ్, పూజారుల విశ్రాంతి భవనం కార్యాలయం, విద్యుదీకరణ పనులు శాశ్వత ప్రాతిపదికన నిర్మించినట్లు తెలిపారు. రెండేండ్లకొకసారి కనీవిని ఎరుగని రీతిలో పెద్దగట్టు జాతర జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపి బడుగుల లింగయ్యయాదవ్, పెద్దగట్టు చైర్మన్ కోడి సైదులుయాదవ్, సత్యనారాయణ పిల్లె, లక్ష్మి, బాషామియా, జాని, వైవి, నగేష్, జీవన్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి, ఆనంద్, శ్రీనివాస్‌యాదవ్, వెంకటేశ్వర్లు, కాచం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# శిలాఫలకం ధ్వంసం

### అడ్డుకోబోయిన సర్పంచ్‌పై దాడి



**పెన్‌పహాడ్, అక్టోబర్ 5, ప్రభాతవార్త:** అభివృద్ధి పనులకు శిలాఫలకాన్ని ఏర్పాటు చేసి మరో కొద్ది రోజుల్లో రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించాల్సి ఉండగా ఆ శిలాఫలకాన్ని గ్రామానికి చెందిన కొందరు మహిళలు ధ్వంసం చేస్తుండగా అడుక్కోబోయిన గ్రామ సర్పంచ్ దరావత్ శాలిబాయ్‌పై దాడి చేసిన సంఘటన మండల పరిధిలోని చిన్న గారెకుంటా తండా గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. సర్పంచ్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలో కొత్త కుంట పునఃనిర్మాణానికి మంత్రి సహకారంతో డిఎంఎఫ్‌టీ నిధులు మంజూరు కాగా శిలాఫలకాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తనకు తెలియకుండా గ్రామానికి చెందిన మహిళలు దరావత్ మంగమ్మ, దరావత్ పద్మ, దరావత్ పరంగిణి శిలాఫలకాన్ని ధ్వంసం చేస్తున్న సమాచారం తెలుసుకుని అడ్డుకోవడానికి వెళ్లిన తనపై దాడి చేసి తన వస్త్రాలను చింపి బూతులు వల్లిస్తూ పెద్ద బండరాయితో తనను చంపే ప్రయత్నం చేశారని ఆరోపించారు. వారిపై చర్యలు తీసుకోవాలి ఎస్ఐ వెంకన్నగౌడ్‌కు పిర్యాదు చేయడం జరిగింది. అదే విధంగా మండలానికి విచ్చేసిన మంత్రికి కూడా పిర్యాదు అందించామని తెలిపారు. గత నెల 29న కూడాడ అభివృద్ధి పనులకు మొదటగా శిలాఫలకం వేస్తే మొత్తం ధ్వంసం చేసి పలగొట్టారని అయినప్పటికీ ఆ శాఖ ద్వారా మరల రెండోసారి శిలాఫలకం వేస్తే దాన్ని కూడా ధ్వంసం చేస్తుండగా అడ్డుకోబోయినని అన్నారు. ఇలాంటి వారిపై చట్ట పరంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

# 24గంటల కరెంట్ ఇస్తారా... ఇవ్వరా...

### - గరిడేపల్లి విద్యుత్ సబ్‌స్టేషన్‌ను ముట్టడించిన కాంగ్రెస్‌పార్టీ

**గరిడేపల్లి అక్టోబర్ 5 ప్రభాతవార్త :** ప్రతినిత్యం ఎక్కడ ప్రసంగించినా బిఆర్ఎస్ నాయకులు వ్యవసాయానికి 24గంటల కరెంటు ఇస్తున్నామని ప్రగల్భాలు పలుకుతున్నారని రండి గ్రామాల్లోకి వచ్చి చూడండి కరెంట్ సక్రమంగా రాక పంటలు ఎండిపోతున్నాయి రైతులు ఎంత మొత్తుకున్న ఉలుకు పలుకు లేకుండా డాంబికాలు మాట్లాడుతున్నారని మండల కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గరిడేపల్లిలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌ను మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ముట్టడించారు. పంటలపై ప్రభుత్వం, అధికారుల తీరు పట్ల నిరసన వ్యక్తం చేశారు. కరెంటు వస్తుందన్న నమ్మకంతో సాగునీరు రాకున్నప్పటికి బోర్లపై ఆధారపడి పంటలు వేశారని తెలిపారు. ఇప్పుడు పంటలు చేతికొచ్చే సమయంలో కరెంటు సరఫరా స క్రమంగా అందకపోవడంతో వేసిన పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రైతులు పంటలు వేసి కష్టకాలంలో ఉన్న ప్రస్తుత సమయంలో లోపాలను సరిదిద్ది కరెంటును ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందించాల్సి ఉండగా ఇదేమి పట్టించుకోకుం డా 24గంటల కరెంటు ఇస్తున్నామంటు ప్రకటనలు గుప్పించడం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇకపై ప్రభుత్వం ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా వెంటనే రైతులకు 24 కరెంటు సక్రమంగా అందించి వేసిన పంటలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. అసలు కరెంటు ఎంతసేపు ఇవ్వాలని పైనుంచి ఆదేశాలున్నాయని గరిడేపల్లి విద్యుత్ అధికారిని నిలదీశారు. లోపం ఎక్కడ ఉందని అసలు ఎందుకు కరెంటు విషయంలో ఉదాసీనతగా ఉంటున్నారని విద్యుత్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఇ నగేష్‌కు మెమోరాండం అందచేశారు.అనంతరం మిర్యాలగూడ - కోదాడ హైవే రహదారిపై కొద్దిసేపు రాస్తారోకో నిర్వహించారు. కా ర్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పయిడిమర్రి రంగనాథ్, మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరె డ్డి,అప్పన్నపేట సర్పంచు ఎడవెల్లి చంద్రారెడ్డి, గుండు రామాంజి, కటకం రమేష్, చాంద్‌మియా, బాల్దూరు సందీప్, బండ నర్సిరెడ్డి, పెండెం ముత్యాలుగౌడ్, గట్టికొప్పుల లక్ష్మారెడ్డి, నాగరాజు, కారింగుల



లింగయ్యగౌడ్, శేఖర్, యోహాన్, చిలకారెడ్డి, కొప్పుల శ్రీనివాసరెడ్డి, రూప్‌సింగ్, పంతులు, శివనాయక్‌తో పాటు వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ, అంతర్జాతీయస్పోర్ట్స్‌లో శిక్షణ

### ఫాదర్ బాలశౌరి

**చందూరు, 5అక్టోబర్,ప్రభాతవార్త :** చందూరు పట్టణంలోని డాన్ బోస్కో జూనియర్ కళాశాలలో జాతీయ, అంతర్జాతీయస్పోర్ట్స్ కు సంబందించి శిక్షణ ఇస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ బాలశౌరి తెలిపారు. ఆయన ఆధ్వర్యంలో స్పోర్ట్స్ అకాడమి ఏర్పాటు చేసిన సందర్భంగా గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ చందూరు మండలంతోపాటు వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు, యువకులకు తమ కళాశాలలో అతి తక్కువ ఫీజు 1500రూపాయలతో జాతీయ, అంతర్జాతీయస్పోర్ట్స్‌కు సంబంధించిన వివిధ ఆటలలో శిక్షణను నిపుణులైన కోచ్‌లు ఇవ్వనున్నట్లు తెలిపారు. నేటి యువత విద్యతో పాటు గేమ్స్ ,స్పోర్ట్స్ లో అంతర్జాతీయ స్థాయిలో గెలుపొంది ఆదాయం పొందుతున్నారని అన్నారు. తమ కళాశాలలో అందిస్తున్న ఈ అవకాశాన్ని వినియోగించుకుని, జాతీయ, అంతర్జాతీయ స్పోర్ట్స్‌లో విజయం సాధించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వినోద్‌కుమార్, రమేష్, మహమూద్, కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.